ప్రభాత
# సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వెల రూ.5/ - పేజీలు : 8 బుధవారం 1 అక్టోబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79


PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

### కొత్త గరిష్టాలకు చేరిన బంగారం, వెండి ధరలు

దేశంలో బంగారం, వెండి ధరలు కొత్త రికార్డు గరిష్ఠాలకు చేరుకున్నాయి. సోమవారం దేశ రాజధానిలో వెండి ధరలు ఏకంగా రూ.7,000 పెరిగి కిలోకు రూ.1.50 లక్షలకు చేరుకోగా, బంగారం కూడా రూ.1,19,500కు చేరుకుని కొత్త గరిష్ట స్థాయికి చేరుకుందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది.వెండి ధరలు వరుసగా నాలుగో సెషన్‌లోనూ పెరిగాయి. హైదరాబాద్ మార్కెట్లో కిలో వెండి రూ. 1.60 లక్షల(అన్ని పన్నులు కలిపి)కు చేరుకుంది. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పసిడి రూ. 920 పెరిగి 10 గ్రాములకు రూ.1,19,964 (అన్ని పన్నులతో సహా)గా ఉంది. ఆభరణాల తయారీలో వాడే 22 క్యారెట్ల బంగారం పది గ్రాములు రూ. 850 పెరిగి రూ.


విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news


# పల్లెల్లో సందడి




- షెడ్యూల్ విడుదలతో మొదలైన హడావుడి
- భవిష్యత్ కార్యాచరణపై నేతలు, కార్యకర్తల దృష్టి
- టికెట్ల కోసం ముమ్మర యత్నాలు.. ఓటర్లకు చేరువయ్యేందుకు ప్రణాళిక
- ప్రచారం నిర్వహణకూ ఏర్పాట్లు
- నెల రోజుల పాటు కొనసాగనున్న ఎన్నికల ప్రక్రియ

హైదరాబాద్

స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదలవడంతో పల్లెల్లో హడావుడి మొదలైంది. ఈ ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న వారు.. భవిష్యత్ కార్యాచరణపై దృష్టి సారిస్తున్నారు. ఇప్పటికే టికెట్ ప్రయత్నాలు మొదలు పెట్టిన అన్ని పార్టీల నేతలు, మరోవైపు తాము పోటీ చేయాలనుకునే స్థానాల్లో ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ఆర్థిక వనరులను, మందీ మార్బలాన్ని సమకూర్చుకునే పనిలో పడ్డారు. మండల, జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీలకు ఐదు దశల్లో ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. కాగా అక్టోబర్ 9న తొలిదశ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీతో మొదలై, నవంబర్ 11న ఫలితాల వెల్లడితో ఈ ప్రక్రియ ముగియనుండడంతో.. దాదాపు నెల రోజులు అభ్యర్థులకు ఖర్చుల మోత మోగిపోతుందనే అభిప్రాయం వ్యక్తమౌతోంది. దసరా, ఆ తర్వాత దీపావళి పండుగల మధ్యలో ఎన్నికలు జరగనుండటంతో గ్రామాల్లో విందు భోజనాలు, మందు పార్టీల జోరుతో ఎన్నికల హడావుడి పతాకస్థాయికి చేరడం ఖాయమని అంటున్నారు. తొలుత జిల్లా, - మిగతా2లో



## మనమే రూటు మారుద్దాం!

- హెచ్-1బీ వీసా ఫీజు పెంపుతో భారత్‌లోని జీసీసీలవైపు అమెరికా దిగ్గజ కంపెనీల చూపు
- ఇక్కణ్నుంచీ కార్యకలాపాలను పెంచే ప్రణాళికలు
- గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఉన్న జీసీసీల్లో సగానికిపైగా.. అంటే 1700 జీసీసీలు ఒక్క భారతదేశంలోనే ఉన్నాయి.

5



## 68.5 లక్షల ఓటర్ల తొలగింపు

- బిహార్‌లో ఓటర్ల తుది జాబితా వెల్లడి
- కొత్తగా 21.53 లక్షల ఓటర్ల నమోదు
- మొత్తం ఓటర్ల సంఖ్య 7.42 కోట్లు

5



## కక్ష సాధించాలనుకుంటే.. నన్ను ఏమైనా చేయండి

- మా కార్యకర్తల జోలికి రావొద్దు
- తమిళనాడు సీఎం స్టాలిన్‌కు టీవీకే అధినేత విజయ్ విజ్ఞప్తి

# పర్సంటేజీల దెబ్బకు కాంట్రాక్టర్లు పరార్!


- ఢిల్లీకి పంపేందుకు మూటలుంటయ్..గ్యారెంటీల అమలుకు ఉండవా?
- ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను మరిచారు
- 5 లక్షల భరోసాకార్డు ఎక్కడా..?
- ప్రజల గొంతు కోసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- బ్రేక్‌ఫాస్ట్‌ను బంద్ చేసిందెవరు?
- కాంగ్రెస్ సర్కార్ అప్పులపై చర్చ జరగాలి





# కాంగ్రెస్ పాలనలో కమీషన్లు డబుల్

- ముడుపులు చెల్లిస్తేనే బిల్లుల చెల్లింపులు..
- బీజేపీలో 40% ఉంటే ఇప్పుడు 80 శాతం కమీషన్లు
- ముడుపులు ముట్టచెప్పనిదే బిల్లులకు మోక్షం లేదు
- కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధ రామయ్యకు కాంట్రాక్టర్ల లేఖ
- ఏటీఎం సర్కారు అంటూ బీజేపీ తీవ్ర విమర్శలు



# గంటకో రైతు.. ఉరి కొయ్యకు!

- దళితులపై తీవ్ర దాడులు.. ఎక్కడ చూసినా కిడ్నాప్‌లు
- ఎన్సీఆర్బీ-2023 నివేదికలో సంచలన విషయాలు
- రోజుకు సగటున 30 మంది రైతన్నల బలవన్మరణం
- మోదీ హయాంలో దేశంలో అన్నదాతల దుస్థితి ఇది
- రైతు ఆత్మహత్యల్లో టాప్‌లో బీజేపీ, కాంగ్రెస్ రాష్ట్రాలే
- బీజేపీ పాలనలో నేరాలకు అడ్డాగా మారుతున్న దేశం
- ఏడాదిలో 4.5 లక్షల మంది మహిళలపై అరాచకాలు

హైదరాబాద్/న్యూఢిల్లీ

'అచ్చేదిన్' తెస్తామని గద్దెనెక్కిన కేంద్రంలోని మోదీ సర్కారు ప్రజలకు సచ్చేదినాలను చూయిస్తున్నది. బీజేపీ పాలనలో అన్నంపెట్టే రైతన్నకు దిక్కులేకుండా పోయింది. మహిళలను దేవతలుగా పూజించే ఈ పుణ్యభూమిలో ఆడబిడ్డలకు భద్రత కరువయ్యింది. దళితులపై దాడులు - మిగతా2లో

## వంద శాతం పంటల సాగు

# 5వ తేదీ నాటికి అభ్యర్థుల పేర్లు పంపండి

**ఒక్కో జడ్పీటీసీ స్థానానికి ముగ్గుర్ని ప్రతిపాదించాలి**

**మంత్రులు, డీసీసీ అధ్యక్షులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచన**

హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ స్థానాలకు అభ్యర్థుల పేర్ల జాబితాలను అక్టోబరు 5వ తేదీ నాటికి పీసీసీకి పంపాలని మంత్రులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ(డీసీసీ) అధ్యక్షులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అన్ని జిల్లాల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులతో సంప్రదించి ప్రతి జడ్పీటీసీ స్థానానికి ముగ్గురు బలమైన.. అర్హులైన అభ్యర్థులను గుర్తించాలని స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం జూమ్ ద్వారా సీఎం మాట్లాడారు. పీసీసీ అధ్యక్షుడు - మిగతా2లో



# ప్రజల పక్షాన నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ**



**భువనగిరి, సెప్టెంబర్ 30(ప్రభాత సూర్య):** ప్రజల ప్రక్షాన నిలబడి నిరంతరం ఉద్యమిస్తూ గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం పాటుపడుతున్న సిపిఎం అభ్యర్థులను సర్పంచులుగా, ఎంపిటిసిలుగా, జడ్పిటిసిగా గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరి సిపిఎం భువనగిరి మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా, మండలలా సమగ్రాభివృద్ధి కోసం నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తుందని తెలిపారు. మండలంలో బస్వాపురం ప్రాజెక్టు పూర్తిచేసి అన్ని గ్రామాలకు కాలువల ద్వారా నీళ్లు అందించాలని, నిర్వాసితులకు తగిన నష్టపరిహారం ఇవ్వాలని, ట్రిబుల్ ఆర్ నిర్వాసితులను ఆదుకోవాలని, గ్రామాలలో లింకు రోడ్లు ఏర్పాటు చేయాలని, వివిధ గ్రామాల్లో హైలేవల్ బ్రిడ్జిలను కాలువలపై నిర్మాణం చేయాలని నిరంతరం పోరాడుతుంది సిపిఎం అన్నారు. రైతాంగము, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, సంఘటిత ఆసంగటిత కార్మికుల సమస్యల పైన కూడా అనేక పోరాటాలు నిర్వహించినామని అన్నారు. గ్రామాలలో ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్ ఇవ్వాలని గ్రామ గ్రామాన పోరుబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొచ్చామని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల పక్షాన నిలబడి అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే సిపిఎం అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని అందుకు ప్రజలు సహకారం అందించాలని కోరారు. మండలంలోని అనాజిపురం, హన్మాపురం, చీమలకొండూరు, పెంచికల్ హాడ్, బస్వాపురం, వడపర్తి, ముత్తిరెడ్డిగూడెం, ముస్త్యాలపల్లి, నమాత్ పల్లి, నందనం సర్పంచులుగా, అనాజిపురం, బస్వాపురం, హన్మాపురం, ముత్తిరెడ్డిగూడెం, వీరవెల్లి, నందనం గ్రామాలకు సంబంధించిన ఎంపిటిసిలుగా, భువనగిరి మండల జెడ్పిటిసిగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్వతంత్రంగా పోటీ చేస్తున్నామని అందుకు ఆయా గ్రామాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించి గ్రామాల అభివృద్ధికి సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య , పాండాల మైసయ్య, అబ్దులపురం వెంకటేష్, మోటే ఎల్లయ్య, కొండపురం యాదగిరి, కళ్లెం లక్ష్మీ నరసయ్య, మధ్యపురం బాల్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ,జడ్పీటీసీ,సర్పంచ్ ఎన్నికలలో గెలుపే లక్ష్యం

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరు వీరారెడ్డి**



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 30( ప్రభాత సూర్య ):** స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో... మంగళవారం భారతీయ జనతా పార్టీ సంస్థాన్ నారాయణపురం మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శక్తి కేంద్ర ప్రబారి, ప్రముఖులు మండల పదాధికారులు ఆ పై స్థాయి నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం వచ్చేనెల జరగబోయే ఎంపీటీసీ,జడ్పిటిసి,సర్పంచ్ ఎన్నికల కోసం అందరు సమాయత్తం కావాలని, దానికోసం దసరా పండుగ మరుసటి రోజు అనగా అక్టోబర్ 3వ తారీఖు నాడు ప్రతి గ్రామంలో పార్టీ సమావేశాలు ఏర్పాటుచేసి అట్టి సమావేశాలలో ఓటర్ లిస్టు ముందు పెట్టుకొని వార్డు మెంబర్ జాబితాను మండల పార్టీకి అందజేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తల నిర్దేశించి,వచ్చిన రిజర్వేషన్ల ప్రకారం అభ్యర్థులు ఎవరు పోటీ చేసినా కూడా కార్యకర్తలందరూ తామే అభ్యర్థులుగా పనిచేసి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్, భాస్కరనరసింహ, వంగరి రఘు , బండమీది కిరణ్, చిలువేరు వెంకటేశం, నందగిరి జగత్ కుమార్,గొల్లూరి యాదగిరి సాగర్,కుకుడాల మహేందర్ రెడ్డి, ఆత్కూరి రాములు, భూసా శ్రీను, కట్కూరి లక్ష్మీ వెంకటేష్ గౌడ్, వెలిజాల శీను, సురివి వెంకటేష్ గౌడ్, సంగిశెట్టి లక్ష్మీనారాయణ,ఉప్మాగుల గిరిబాబు గౌడ్ , కోడూరు బీరప్ప, ఏనుగు బుచ్చిరెడ్డి, ఉడుగు నాగరాజుగౌడ్, బద్దం యాదయ్య గౌడ్,గుండె మల్లేష్ యాదవ్,ఉడుగు నాగరాజు గౌడ్, శక్తి కేంద్ర ప్రబారీలు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# హాఫిజ్ పేట్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గం హాఫీజ్ పేట గ్రామం ఆలయ కమిటీ, హనుమాన్ యూత్ అసోసియేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో "అంగరంగా వైభవంగా బతుకమ్మ వేడుకలు జరిగాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిభా పాటవాలు ప్రదర్శించిన బతుకమ్మ టీం సభ్యులకు ప్రోత్సాహక బహుమతుల అందజేశారు ఏ మొదట బహుమతి గాను 50 గ్రాముల వెండి లక్ష్మి నాణేన్ని అందజేశారు.రెండవ బహుమతికి 30 గ్రాముల లక్ష్మి నాణేన్ని అందజేశారు. మూడవ బహుమతిని 10 గ్రాముల వెండి లక్ష్మి నాణేన్ని అందజేశారు.ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా బాలింగ్ సత్తయ్య మెమోరియల్ ఫౌండేషన్ తరఫునుంచి వారి తనయుడు బాలింగ్ గౌతమ్ గౌడ్ విజేతలకు బహుమతులను అందజేశారు, మొదట బహుమతిని 15,000 రెండవ బహుమతిని 10,000, మూడో బహుమతిని 5000 రూపాయలను విజేతలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా బాలింగ్ గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ.. బతుకమ్మ సంబరాల కార్యక్రమం ఇంతటి విజయవంతం కావటం తనకి ఎంతో సంతోషకరంగా ఉందని తెలిపారు, ఈ కార్యక్రమం ఇంతటి విజయవంతం కావటానికి కారణం ఐనా ప్రతి ఒక్క మహిళాసోదరిమణులకు,ప్రజలకు, అందరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే ఆలయ కమిటీ వారికి హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు

# కన్నుల పండుగగా దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు





**చౌటుప్పల్.సెప్టెంబర్ 30. ప్రభాత సూర్య,:** చౌటుప్పల్ పురపాలక కేంద్రం గాంధీ పార్క్ లో ఆవరణలో ప్రతిష్టించిన దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మంగళవారం పట్టణ కేంద్రంలోని గాంధీ పార్క్ ఆవరణలో ప్రతిష్టించిన శ్రీ దుర్గాదేవి మండపం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా దుర్గాదేవి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో పర్సన్ ఇంచార్జ్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, సిఐ మన్మధ కుమార్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంచికంటి భాస్కర్ గుప్తా, ఎస్సై యాదగిరి, అయ్యాడకు ప్రతాపరెడ్డి, ఢిల్లీ శంకర్ రెడ్డి, సోమవరపు సత్తయ్య, మొగుదాల రమేష్ ,తిరందాసు జగన్నాథం, దాచేపల్లి విజయ్ కుమార్, బాల్యం వెంకటాచలపతి, కర్నాటి శ్యాంప్రసాద్, ఉత్సవ ప్రతినిధులు ముత్యాల హన్మంత రెడ్డి, రవ్వ విజయ్ కుమార్, సందగళ్ళ నాగరాజు ,తాడూరి పరమేష్, బొడిగె బాలకృష్ణ ,జక్కార్థి శేఖర్, తాడూరి వెంకటేష్, చింతల తిరుమలరెడ్డి, తొర్పునూరు పరమేష్ ,బాలగోని గణేష్, గజం ఆనంద్ ,చెరుకు లింగస్వామి, నలపరాజు శేఖర్, వర్గాల రాము, కామి శెట్టి మని తేజ, తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలకు మాజీమంత్రి గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి కి ఆహ్వానం



**గట్టుప్పల్ ప్రభాతసూర్య 30** అక్టోబర్ 3న గట్టుప్పల్‌లో జరగనున్న దసరా ఉత్సవాలకు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డినీ . ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ డా. ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ మర్యాదపూర్వకంగా కలిసి దసరా ఉత్సవాలకు ఆహ్వానించారు.

## పెబ్బేరులో కనకదుర్గమ్మ అవతారంలో భక్తులకు దర్శనం



**పెబ్బేరు సెప్టెంబర్ 30 ప్రభాత సూర్య** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతిష్టించిన లలితా త్రిపుర సుందరి దేవి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రుల పురస్కరించుకొని తొమ్మిదవ రోజు విజయవాడ కనకదుర్గమ్మ అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి ఆలయం చుట్టూ నిమ్మకాయలతో ప్రత్యేకంగా అలంకరించి. విజయవాడలో దుర్గమ్మ తల్లి మాదిరిగా పెబ్బేరులో లలిత దేవి అమ్మవారిని కనకదుర్గమ్మ అలంకారంతోఎంతో చూడముచ్చటగా అలంకరించారు. అమ్మవారిని చూడడానికి రెండు కళ్ళు సరిపోనంత రీతిలో కనకదుర్గమ్మనే ఇక్కడికి వచ్చి కూర్చున్నట్లుగా అలంకరించారు. కార్యక్రమం అనంతరం 9వ రోజూ "చండీ హెూమం" ఘనంగా నిర్వహించారు. ఈ "చండీ హెూమం" కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు. భక్తులు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## శిల్పారామం బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలు.....




**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ లో నీ శిల్పారామం లో నవరాత్రి, బతుకమ్మ మరియు దసరా సెలెబ్రేషన్స్ అండ్ సారీస్ అఫ్ ఇండియా మేళ ను నిర్వహిస్తున్నారు. శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మ ను పేర్చి సద్దుల బతుకమ్మ ను నిర్వహించుకున్నారు. శిల్పారామం మరియు సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నాగపూర్ వారి సంయుక్త నిర్వహణలో లోక్ కళా యాత్ర జానపద నృత్యోత్సవం ఎంతగానో అలరించింది. తెలంగాణ కోలాటం, జమ్మూ డోంగ్రి నృత్యం, పంజాబ్ భాంగ్రా నృత్యం, చత్తీస్గర్ద్ గెడి నృత్యం, మహారాష్ట్ర సొంగి ముఖవాటే మాస్క్ డాన్స్ నృత్య లు ఎంతగానో అలరించాయి. డాక్టర్ రమాదేవి గారి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో మామవతు శ్రీ సరస్వతి, అందముగా, హిరణ్మయిమ్ లక్ష్మి, కృష్ణ జనన శబ్దం, అలువేలుమంగా, భో శంభో అంశాలను నిషిక, ప్రేరణ, శ్రీజ, ధనుష్య, దివ్య, హర్షిని, మానస, సురేఖ, మధులిక, షణ్ముఖ ప్రియా, పల్లవి, శ్లోక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## పాక్ ఆటగాళ్ల స్లెడ్జింగ్కు సమాధానం ఆసియా కప్ గెలవడమే....



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** ఆసియా కప్ గెలవడం దూకుడుగా ఉన్న ప్రత్యర్థి జట్టుకు "ఉత్తమ సమాధానం" అని మిడిల్ ఆర్డర్బ్యాటర్ తిలక్ వర్మ అన్నారు. హైదరాబాద్ శేరిలింగంపల్లి లోని "లెగాల క్రికెట్ అకాడమీ" ని సందర్శించాడు. ఈ సందర్భంగా తిలక్ వర్మ మీడియాతో మాట్లాడుతూ..టైటిల్ పోరులో తన మ్యాచ్ గెలిచే హాఫ్ సెంచరీలో పాకిస్తాన్ ఆటగాళ్ల ఒత్తిడి మరియు మాటలతో రెచ్చగొట్టారని అవన్నీ తట్టుకొని నిలబడ్డాం అని వెల్లడించారు. ప్రారంభంలో కొంత ఒత్తిడి మరియు భయాలు ఉన్నా.. కానీ నేను నా దేశాన్ని అన్నింటికంటే ముందు ఉంచాను.

## శ్రీ దుర్గాదేవి అవతారంలో అమ్మవారు



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 30( ప్రభాత సూర్య )**యాదాద్రి భువనగిరి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రము లోని శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నప్రసాద సేవ ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉ త్సవాలలో భాగంగా తొమ్మిదవ రోజు శ్రీ దుర్గాదేవి అవతారంలో అమ్మవారు దర్శనమివ్వగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఆశ్రమం వ్యవస్థాపకులు శ్రీ శ్రీ శ్రీ శంకరానంద స్వామి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా కంటి అద్దాలు పంపిణీ

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 30( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి అవసరం ఉన్నవారికి శంకరం హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్ చేయించి కంటి పరీక్షలు చేయించుకున్న వారికి కండ్లజోడును మంగళవారం 300 మంది కి కంటి అద్దాలను స్థానిక చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. మానవసేవయే-మాధవసేవాంటూ పేదలు బడుగు బలహీన వర్గాల కు అండగా నేనున్నానంటూ ప్రతి విషయము లో దాతృత్వాన్ని చాటుకుంటున్న గొప్ప వ్యక్తి శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు వీరి సహకారంతో సేవా కార్యక్రమాలు పేదలకు అందించటం గొప్ప విషయమని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ చెప్పారు. మునుముందు స్వచ్ఛందంగా తన సొంత డబ్బులతో ఈ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచుటము ధ్యేయంగా నిర్ణయించుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి అక్బర్ అలీ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు కృష్ణ, బీసీ సెల్ మండల అధ్యక్షులు రత్తపల్లి యాదయ్య, యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రమేష్ బాబు, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిలువేరు శంకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చిలుకూరి శ్రీనివాస్, మాజీ వార్డ్ సభ్యులు ఉప్పరగొని యాదయ్య, బోమ్మరబోయిన రాధా రవికుమార్, మహేశ్వరం విఘ్నేశ్వర్,రాసమల్ల గాలయ్య, బల్గూరి శివ, అంతటి స్వామి



గౌడ్, సింగం కృష్ణ, రేవనపల్లి గోపాల్, ఉప్పల రాజయ్య, రాసమల్ల వెంకటయ్య, రాసమల్ల సత్తయ్య, ఈసం శివకుమార్, జక్క నాగభూషణం, గునిగంటి రాజు గౌడ్,ఎర్రోళ్ల ముత్తయ్య, దూసరి వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద యువకేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గాదేవిని దర్శించుకున్న

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల కృష్ణ రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 30( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో వివేకానంద యువకేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా దుర్గాదేవిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి 20,116/- రూపాయలు చందా అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల కృష్ణ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాస మల్ల యాదయ్య, చిలువేరు నరసింహ, మైలారం రాములు, మినుగు గోపాలు,చిలుకూరి శ్రీనివాస్, అన్నం మల్లేష్, అరవింద్ రెడ్డి, సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## లక్కారం మోడల్ స్కూల్ విద్యార్థుల ఇంటర్నిషిప్



**చౌటుప్పల్. సెప్టెంబర్ 30. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పురపాలక కేంద్రం,లక్కారం గ్రామ పరిధిలో ఉన్న మోడల్ స్కూల్ లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వృత్తి విద్య కోర్సును అభ్యసిస్తున్న ఐదు మంది విద్యార్థులు వృత్తి విద్య కోర్స్ లో భాగంగా పురపాలక కేంద్రంలోని రిటైల్ ట్రేడ్ సంబందించిన రిలయన్స్ ట్రెండ్స్ బట్టల దుకాణాన్ని విద్యార్థులు సందర్శించి పలు విషయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి పది రోజుల ఇంటర్నిషిప్ సద్వినియోగం చేసుకోవడం వలన విద్యార్థులకు జీవితంలో చాలా ఉపయోగ పడుతుందని తెలిపారు. భవిష్యత్ లో ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకొని జీవితంలో స్థిరపడడానికి మార్గం సుగమం చేసుకోవచ్చన్నారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ సరస్వతి మాట్లాడుతూ... విద్యార్థులు దసరా సెలవుల్లో పది రోజుల పాటు విద్యార్థులు వృత్తి విద్య కోర్సులో భాగంగా చౌటుప్పల్ లోని ప్రముఖ వ్యాపారి రిలయన్స్ ట్రెండ్స్ షాపింగ్ మాల్ లో ఇంటర్నిషిప్ చేస్తున్నారని వివరించారు. దీని వల్ల విద్యార్థులకు ప్రయోగా పూర్వక జ్ఞానం వస్తుందన్నారు. అలాగే విద్యార్థులకు నిజ జీవితంలో సొంతంగా స్వశక్తిపై నిలబడేందుకు స్వశక్తిపై ఉపయోగ పడుతుందని, విద్యార్థులు ఈ ఇంటర్నిషిప్ ను సద్వినియోగం చేసుకోవాలని, ఇట్లాంటి చక్కటి అవకాశం విద్యార్థులకు కల్పించిన సమగ్ర శిక్ష కు, ప్రభుత్వానికి వొకేషనల్ టీచర్ బాలరాజు ప్రకాష్ ధన్యవాదములు తెలిపారు.

## కనకదుర్గ దేవి అవతారంలో దర్శనమిచ్చిన వాసవి మాత





నవదుర్గల అలంకరణలో చిన్నారులు వేషధారణ
అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**పెబ్బేరు సెప్టెంబర్ 30 ప్రభాత సూర్య** దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెబ్బేరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు తొమ్మిదో రోజు మంగళవారం కనకదుర్గ దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచే అమ్మవారి మూలవిరాట్తో పాటు ఉత్సవ విగ్రాహానికి ఆలయ అర్చకులు పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణానికి చెందిన ఆర్యవైశ్య దంపతులు పూజలో కూర్చుకున్నారు. ఆర్యవైశ్య మహిళలు తమ చిన్నారులకు నవ దుర్గల అలంకరణ చేశారు. వారికి హారతులు ఇచ్చి వారిని అమ్మవారి ప్రతి రూపాలుగా కొలిచారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆలయానికి చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవరశెట్టి మహేష్ ఆయనకు సాదరంగా ఆహ్వానం పలికారు. మాజీ మంత్రితో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహంతో పురుషులు, మహిళలు పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం తీరొక్క పూలతో బతుకమ్మలను తయారు చేసి మహిళలు, చిన్నారులు బతుకమ్మ ఆడారు. అనంతరం ఆలయ అర్చకులు మహా మంగళహారతి నీరాజనం ఇచ్చి భక్తులకు తీర్థ, ప్రసాదాలను అందజేశారు. దాతల సహకారంతో ఆర్యవైశ్య సంఘం సభ్యులు అన్నప్రసాదం, అల్పాహారం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ఆలయ కమిటీ సభ్యులు మహిళలు భక్తులు పాల్గొన్నారు

## సిగాచీ పరిశ్రమ ఘోర ప్రమాదానికి 90 రోజులు

మృతి చెందిన 54 మంది కార్మికులకు నివాళులర్పిస్తూ ఐటిడిఏ పాశమైలారం లో సిఐటియు ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ
ముఖ్యమంత్రి నెలరోజుల్లో కోటి రూపాయల నష్టపరిహారం ఇస్తామని ప్రకటన...
మిగిలిన 75 లక్షలు నష్టపరిహారం బాధ్యత కుటుంబాలకు ఒకేసారి ఇవ్వాలి..
సిఐటియు సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 30 :**సిగాచీ పరిశ్రమ ఘోర ప్రమాదంలో 54 మంది కార్మికులు మృతి చెంది మరో 28 మంది కార్మికులు తీవ్ర గాయాలపాలై క్షతగాత్రులుగా మిగిలిపోయిన ఘటనకు నేటికీ 90 రోజులు అయ్యింది. ఈ సందర్భంగా ఐడిఏ పాశమైలారంలో సిఐటియు ఆధ్వర్యంలో మృతి చెందిన కార్మికులకు నివాళు లర్పిస్తూ బాధిత కార్మికుల కుటుంబ సభ్యులు సిఐటియు కార్యకర్తలు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ స్వయానా రాష్ట్రం ముఖ్యమంత్రి కోటి రూపాయలు నెల రోజుల్లో మృతి చెందిన కార్మిక కుటుంబాలకు నష్ట పరిహారం అందిస్తామని చెప్పి 90 రోజులైనా ఇంకా పూర్తి నష్టపరిహారం అందలేదని అన్నారు. ఒక్కొక్క కార్మికుడికి కేవలం 25 లక్షలు నష్టపరిహారం అందిందని ఇంకా 75 లక్షలు నష్టపరిహారం అందలేదని అన్నారు. తక్షణమే మిగిలిన నష్టపరిహారం ఒకేసారి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి క్షతగాత్రులుగా మిగిలిపోయిన కార్మికులకు పూర్తిస్థాయి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదం నుండి బయటపడిన కార్మికులకు జీతాలు లేక రోడ్డున పడ్డారని అన్నారు. మూడు నెలల జీతాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు డిప్యూటీ లేబర్ కమిషనర్ వెంటనే స్పందించాలని అన్నారు సిగాచీ యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తుందని అన్నారు. యాజమాన్యం కార్మికులకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సిగాచీ కార్మికుల కుటుంబాలకు సిఐటియు అండగా ఉండి పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజు, వెంకటేష్, చంద్రయ్య, శ్రీనివాస్, నగేష్, రమేష్, అన్నాజీ, ప్రభు, బాధిత కార్మిక కుటుంబ సభ్యులు రాందాస్, అన్సారి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులు , రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశమైనా కలెక్టర్

**ప్రభాతసూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 30 :**స్థానిక సంస్థల ఎన్నికల 2025, ఎంపీటీసీ, జడ్పిటిసి , సర్పంచ్, వార్డు సభ్యుల స్థానిక ఎన్నికల ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. మంగళ వారం కలెక్టరేట్ సమావేశమందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులు , అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ,స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో నిన్నటి నుండి ఎన్నికల కోడ్ కచ్చితంగా అమలులో ఉంటుందని అన్నారు . ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని తెలిపారు . రాజకీయ పార్టీ ప్రతినిధులకు ఏవైనా సందేహాలు ఉంటే అధికారులతో సమగ్రంగా నివృత్తి చేసుకోలావని తెలిపారు . ఎన్నికల కోడ్ నిబంధనలు , లా ఆర్డర్ నిబంధనలు 100పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టంగా పేర్కొన్నారు.ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో రాజకీయ పార్టీల నాయకులు, యువత సోషల్ మీడియా వినియోగం విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. జిల్లా లో 25 జెడ్.పీ.టీ.సీ, 261 ఎం.పీ.టీ.సీ స్థానాలకు రెండు విడతలలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లా లో మొత్తం 613 గ్రామ



పంచాయతీలకు గాను తొలి విడతలో 334 జీ.పీలు , 2872 వార్డులు , రెండవ విడతలో 279 జీ.పీలు ,2498 వార్డులో ఎన్నికలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించామని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమిస్తూ, వారికి మలివిడత శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,జడ్పీ సీఈఓ జానకిరెడ్డి ,డి పి ఓ సాయిబాబా, జిల్లా కాంగ్రెస్ పార్టీ. పాషా. బి ఆర్ ఎస్. తారా సింగ్ . బిజెపి. తులసి రెడ్డి . సిపిఎం. అడివయ్యా . సిపిఐ. కృష్ణ. ఎంఐఎం. యాకూబ్ అలీ . టిడిపి. బదయ్య. బీఎస్పీ. డేవిడ్ ,సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ బోర్డ్ కాలనీలో బతుకమ్మ ఉత్సవాలు

ముఖ్యఅతిథిగా పాల్గొన్న షేక్ జహంగీర్ బాబా



**నల్గొండ సెప్టెంబర్ 30 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణం మంగళవారం 30 వ వార్డ్ హౌసింగ్ బోర్డు కమ్యూనిటీ హాల్ గ్రౌండ్ లో విజయదశమి పండగ సందర్భంగా మహిళ సోదరిమణులు ఆధ్వర్యంలోనిర్వహించిన సద్దల బతుకమ్మ కార్యక్రమంలో ముఖ్య అతిధిలు గా రచయిత మరియు కాలనీ పెద్దలు శ్రీ వేణు సంకోజు సార్ గారితో కలిసి పాల్గొన్న యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి 30 వార్డ్ యువ నాయకులు షేక్ జహంగీర్ బాబా , ఈ బతుకమ్మ కార్యక్రమం లో వార్డ్ మహిళలు ఉత్సహంగా దాండియా మరియు కోలాటం తో బతుకమ్మ ఆడటం జరిగింది ఈ కార్యక్రమం లో పాల్గొన్న దాదాపు 130 మంది మహిళ లకి చీరలు బహుమతి గా ఇవ్వటం జరిగింది కార్యక్రమం లో వార్డ్ సభ్యులు కొప్పుప్రవీణ్ సలీం నిరంజన్ రెడ్డి దోనూరి అభిషేక్, గిరీష్ , అతిక్ శంకర్ యాదవ్ గారు, యువజన కాంగ్రెస్ వార్డ్ అధ్యక్షులు సజ్జత్, శరత్, ఉబెస్, తదితరులు పాల్గొన్నారు

## పేద కార్మికులకు చీరలు అందించిన రవీందర్ యాదవ్.....

బతుకమ్మ, దసరా సందర్భంగా అందజేత
ప్రభుత్వం చీరలకు ఇవ్వకుండా దగా చేస్తుంది
పేదలు సంతోషంగా పండుగను జరుపుకోవాలి
కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ఎగ్గొట్టిన వాటితో సహా మహిళలకు ఇస్తాం
భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :**శేరిలింగంపల్లిలో ని పేద కార్మికులకు భారాస సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ చీరలు అందజేశారు. రవీందర్ యాదవ్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ కార్మికులకు బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా కానుకగా మహిళలకు చీరలను పంచారు. పలువురు కార్మికులు రవీందర్ యాదవ్ కార్యాలయంలో ఆయన చేతుల మీదుగా చీరలను అందుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రతి ఏటా ఇస్తున్నట్లే ఈ ఏడాది కూడా మహిళలకు, పేదలకు దసరా కానుకను అందించానని తెలిపారు. భారాస అధినేత కేసీఆర్ హయాంలో మహిళలకు బతుకమ్మ చీరలు అందేవన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఏడాది చీరలు ఇవ్వకుండా మహిళలను దగా చేస్తుందని విమర్శించారు. రెండు చీరలు ఇస్తామని గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ పార్టీ నేతలు ఒక్క చీరను కూడా అందించలేదన్నారు. పేదలకు చేయాలని మనస్సున్న మహారాజు ఒక్క కేసీఆర్ మాత్రమేనని మరోసారి స్పష్టం అయ్యిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దోచుకోవడమే తప్ప పేదలకు సాయం అదించే గుణం కాదని రుజువైందని వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో భారాస అధికారంలోకి వస్తుందని, ఇప్పుడు చీరలతో సహా కేసీఆర్ ప్రభుత్వంలో అందిస్తామని ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

# ఘనంగా రామానంద చటర్జీ 82, వ వర్ధంతి



చటర్జీకి ఘనంగా నివాళులు
అర్పించిన జర్నలిస్టులు, అధికారులు

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 30:** మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలో భారతదేశ మొట్టమొదటి పాత్రికేయ పితామహుని వర్ధంతి వేడుక సందర్భంగా గత రెండు సంవత్సరాల క్రితం ఆయన పేరుతో ఏర్పాటు చేసిన రామానంద చటర్జీ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ క్లబ్ అధ్యకుడు నాగరాజు చారీ,తో పాటు జర్నలిస్ట్ లు చటర్జీ 82,వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రతినిధులు రాజీవ్ రెడ్డి, పోల నవీన్, హాజరయ్యారు. మొదటగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి మహానుబావున్ని మనము చూడ లేమని ఆచారణలో ఎందరో స్వాతంత్ర సమరయోధుల మధ్య తొలి పాత్రికేయునిగా సేవలందించిన గొప్ప వ్యక్తి రామానంద చటర్జీ కావడం గొప్ప విషయమని వారు కొనియాడారు. చటర్జీ జ్ఞాపకాలను మన ముందుకు తెచ్చి ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను జరుపుకోవడం చాలా గర్వించదగ్గ విషయమఅని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు చారి తోటి జర్నలిస్టులను అభినదించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు రవికుమార్ గౌడ్, సత్యనారాయణ, మధు, శ్రీశైలం, కృష్ణ, జామిరోద్దీన్, రమేష్, ప్రవీణ, శ్రీ శైలం, ఆకుల యాదగిరి, ప్రజా ప్రతినిధులు సందీప్ కుమార్, పురుషోత్తం, తో పాటుతదితరులు పాల్గొన్నారు.

## నల్గొండలో కందిసేన కమిటీ ఆధ్వర్యంలో దాండియా మహొత్సవం2025-

ముఖ్యఅతిథిగా పాల్గొన్న చెరుకుపల్లి సాయికుమార్

**నల్గొండ సెప్టెంబర్ 30 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణం వీటి కాలనీ బండారి గార్డెన్ లో మంగళవారం కందిసేన కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రి దాండియా మహొత్సవం 2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాకృత్యాలు, ఆటపాటలతో భక్తిశ్రద్ధలతో యొక్క కార్యక్రమాన్ని మొదటిసారిగా నల్గొండకు




పరిచయం చేసినందుకు కంది సేన కమిటీకి నల్గొండ పట్టణ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు ప్రతి సంవత్సరం ఈ విధంగా దాండియాను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి సాయికుమార్,, భైరగొని అభిరామ్,, భైరగొని అబి, పొనగంటి రాజేష్, సాయి చరణ్,, శ్యామ్,, నల్గొండ పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నిత్య అన్నదానం కోసం ఆలయాలకు రూ. 15,3000 వేలు విరాళం అందజేత

తన మానవత్వాన్ని చాటుకున్న పుప్పాల అజయ్ కుమార్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 30 (ప్రభాత సూర్య) :** హైదరాబాద్ నగరం పాతబస్తీ చత్రినాక ప్రాంతానికి చెందిన పుప్పాల అజయ్ కుమార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాయలసీమలోని అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి, బుగ్గర్స్మేశ్వర స్వామి ఆలయం, మహానంది క్షేత్రాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు ఆలయాలకు వారి కుటుంబ సభ్యులతో కలిసి భక్తుల కోసం శాశ్వత నిత్య అన్నదానం చేయాలని దృఢ సంకల్పంతో చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆలయాలకు వచ్చే భక్తుల సౌకర్యం కోసం నిత్య అన్నదానం నిర్వహించాలని అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి రూ. 51,000, బుగ్గర్స్మేశ్వర స్వామి ఆలయానికి రూ. 51,000, మహానంది శివాలయానికి రూ. 51,000 వేల రూపాయలు




అన్నదానం నిమిత్తం ఆలయ నిర్వాహకులకు సామాజిక కార్యకర్త పుప్పాల అజయ్‌కుమార్ తన కుమారుడు పుప్పాల మణిరాగ్ జన్మదినోత్సవం సందర్భంగా అందజేశారు. ఈ



కార్యక్రమంలో పుప్పాల అశ్విన్ కుమార్, పుప్పాల ఆదర్శ్ కుమార్, పుప్పాల శ్రీరాగ్, బంటి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**రామడుగు, సెప్టెంబర్ 30( ప్రభాత సూర్య):** రామడుగు మండల కేంద్రంతోపాటు వన్నారం గ్రామంలో మంగళవారం రోజున అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దేవత పల్లకి సేవ ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, పూజ లు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తిని పట్టువస్త్రాలతో అలంకరించి పల్లకిలో కొలువుదీర్చి మహిళలు కోలాటం మేళతాళాల మధ్య వీధి వీధినా చుట్టూ ఊరేగించారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ ఎంపీపీ రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి హరీష్ భరత్ అజయ్ సాయి ప్రేమ్ సాగర్ రాజు సూర్యప్రకాష్, దిలీప్, కుమార్ సిరికొండ మధు, తలారి మణిదీప్, శ్రావణ్, అభిలాష్, శివ, రమేష్, రవి జవ్వాజి అజయ్ రాము కన్ని సన్నీ తదితరులు పాల్గొన్నారు

## దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలి

చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్





**చౌటుప్పల్.సెప్టెంబర్ 30. ప్రభాత సూర్య :** అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదని చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 13వ వార్డు రామ్ నగర్ లోని దుర్గా యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని తన చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ కుమార్ గౌడ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేవి ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం సమాజంలో సేవా భావాన్ని ఐక్యతను పెంపొందిస్తుందని అన్నారు. దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. అనంతరం నిర్వాహకులు అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మాజీ ఉపసర్పంచ్ పాక పద్మ చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ యువజన నాయకులు తొర్పునూరి రవి గౌడ్,మార్గం స్వామి, మార్గం నరసింహ, బెల్లి కృష్ణ, కడెం వెంకటేష్, తొర్పునూరి బాబు, బోదుల మురళి, మార్గం లింగస్వామి, మోగుదాల రాకేష్, జంగయ్య జంగయ్య, చెవగోని మహేష్, ఉత్సాహ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ పట్టణంలో తాళం వేసిన ఇంట్లో చోరీ

బతుకమ్మ పండుగ కోసం అని స్వగ్రామానికి ప్రయాణం,
తిరిగి వచ్చేసరికి ఇల్లు లూటీచేసిన దొంగలు

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 30 :** నర్సాపూర్ పట్టణంలో గత రాత్రి గుర్తు తెలియని దొంగలు తాళం వేసి ఉన్న ఇంటి తాళం పగలగొట్టి చోరీ చేశారు. నర్సాపూర్ మండలం చిప్పల్ పూర్తి గ్రామానికి చెందిన పెద్ద సురేష్ తండ్రి అంజయ్య వయసు (35) సంవత్సరాలు అనే వ్యక్తి నర్సాపూర్ పట్టణంలోని శ్రీనివాస వైన్స్ వెనకాల గల ఓ ఇంట్లో తన కుటుంబంతో కిరాయికు ఉంటున్నారు. అయితే బతుకమ్మ పండుగ సందర్భంగా సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో నర్సాపూర్ మండలంలోని తమ స్వగ్రామమైన చిపల్ తుర్తి స్వగ్రామానికి వెళ్లారు. అదే అదునుగా భావించిన దొంగలు తాళం వేసి ఉన్న ఇల్లును గమనించి చోరీ చేశారు ఇంట్లో ఉన్న 65 వేల రూపాయలు నగదు, ఐదు తులాల వెండి పట్టిలను అపహ రించారు. అయితే రోజు మాదిరిగానే ఇంటి ఓనరు మల్లేష్ వాకింగ్ కోసమని బయలుదేరగా అటువైపుగా చూడగా ఇంటి డోర్ తాళం పగలగొట్టి ఉన్న విషయాన్ని గమనించి సురేష్ కు ఫోన్ ద్వారా విషయాన్ని తెలుపగా వెంటనే వచ్చి ఇంట్లో పడివున్న బట్టలు, సామాగ్రిని గమనించి వెంటనే బీరువాను చూడగా బీరువా లాకర్ లో దాచి ఉంచిన 65 వేల రూపాయలు, ఐదు తులాల వెండి పట్టీలు కనిపించకపోవడంతో సురేష్ నిర్గంత పోయారు. వెంటనే నర్సాపూర్ పట్టణంలోని పోలీస్ స్టేషన్కు వెళ్లి జరిగిన




విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దోపిడి జరిగిన ఇంటి పరిసరాలను పరిశీలించారు. చోరీ నిర్వహించిన దొంగలను వెంటనే పట్టుకొని చోరీ సొమ్మును బాధితులకు అందిస్తామని పోలీసులు హామీ ఇచ్చారు.

## దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలి

-చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు
బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్

**చౌటుప్పల్.సెప్టెంబర్ 30. ప్రభాత సూర్య :** అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదని చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 13వ వార్డు రామ్ నగర్ లోని దుర్గా యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని తన చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ కుమార్ గౌడ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేవి ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం సమాజంలో సేవా భావాన్ని ఐక్యతను పెంపొందిస్తుందని అన్నారు. దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. అనంతరం నిర్వాహకులు అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మాజీ ఉపసర్పంచ్ పాక పద్మ చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ యువజన నాయకులు తొర్పునూరి రవి



గౌడ్,మార్గం స్వామి, మార్గం నరసింహ, బెల్లి కృష్ణ, కడెం వెంకటేష్, తొర్పునూరి బాబు, బోదుల మురళి, మార్గం లింగస్వామి, మోగుదాల రాకేష్, జంగయ్య జంగయ్య, చెవగోని మహేష్, ఉత్సాహ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం 53వ మహాసభ



రైతుల సంక్షేమానికి రైతు సహకార సంఘాలు కృషి
రాష్ట్ర టెస్కాబ్ వైస్ చైర్మన్, డిసిసిబి చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యలి

**తుర్కయంజాల్,సెప్టెంబర్ 30, ప్రభాత సూర్య:** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర టెస్కాబ్ వైస్ చైర్మన్,డిసిసిబి చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీలో తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం యొక్క 53వ సర్వసభ్య సమావేశం సంఘం చైర్మన్,రాష్ట్ర టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకూర్మ సత్తయ్య అధ్యక్షతన మన్నెగుడ జెఎంఆర్ గార్డెన్లో నిర్వహించారు. వారు మాట్లాడతు రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రైతులు పక్షపాత ప్రభుత్వమని అన్నారు. రైతులంతా తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి,సంఘం అభివృద్ధికి




పాటుపడాలని సూచించారు.తుర్కయంజాల్ సహకార సంఘం లాభాల బాటలో దూసుకెళ్లడం సంతోషం అన్నారు. రైతుల కోసం సహకార సంఘం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటానని తెలిపారు. రైతన్నల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు వంగేటి లక్ష్మారెడ్డి,సామ సంజీవ రెడ్డి, జక్క కృష్ణారెడ్డి, సామ సత్యనారాయణ రెడ్డి, చాపల యాదగిరి, నర్సింగ్ రావు, కొండ్రు స్వప్న శ్రీనివాస్, చెక్క లక్ష్మమ్మ, శీలం లక్ష్మమ్మ, జిట్టా భార్గవి,మాజీ చైర్మన్ లు సంరెడ్డి బాల్ రెడ్డి, కొంతం మల్లారెడ్డి,సంఘం సీఈఓ వై.రాందాస్,మాజీ సర్పంచ్ లు కందాడ లక్ష్మారెడ్డి,చెవుల దశరథ, బీజేపీ అధ్యక్షుడు ఎలిమేటి నరసింహారెడ్డి,కందాల బాల్దేవ్ రెడ్డి, భాస్కర్ చారీ,చేగురి వెంకటేష్,మెత్తరి శంకర్,చెక్క సుధాకర్,జీవి స్వామి గౌడ్,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండలో నంది సేన కమిటీ ఆధ్వర్యంలో దాండియా మహోత్సవం2025 -

ఆర్గనైజింగ్ సెక్రటరీ చెరుకుపల్లి సాయికుమార్



**నల్గొండ సెప్టెంబర్ 30 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణం వీటి కాలనీ బండారి గార్డెన్ లో మంగళవారం నందిసేన కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రి దాండియా మహోత్సవం 2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాకృత్యాలు, ఆటపాటలతో భక్తిశ్రద్ధలతో యొక్క కార్యక్రమాన్ని మొదటిసారిగా నల్గొండకు పరిచయం చేసినందుకు నంది సేన కమిటీకి నల్గొండ పట్టణ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు ప్రతి సంవత్సరం ఈ విధంగా దాండియాను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి సాయికుమార్,, భైరగొని అభిరామ్,, భైరగొని అబి, పొనగంటి రాజేష్, సాయి చరణ్,, శ్యామ్,, నల్గొండ పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనగర్ కాలనీలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు

అభంజనయ దేవాలయ కమిటీ చైర్మన్ ఆకునూరి సత్యనారాయణ



**నల్గొండ సెప్టెంబర్ 30 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణం శ్రీనగర్ కాలనీలో మంగళవారం అబంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ కుటుంబ సమేతంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీనగర్ కాలనీ వాసులు, పట్టణ ప్రజలు పిల్లాపాపలతో సుఖసంతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లంల సైదులు యాదవ్,,లక్ష్మణ్ రాగిణి రేణుక ఉమారాణి రాణి ప్రసన్న లలిత్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



**చౌటుప్పల్. సెప్టెంబర్ 30. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మండల కేంద్రం దామేర గ్రామ శివారులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదలో వ్యక్తి దుర్మరణం పాలైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. సిఐ మన్మధకుమార్ తెలిపిన వివరాలు ప్రకారం.. సెప్టెంబర్ 30 మంగళవారం సాయంత్రం సుమారు 5:30 గంటల సమయం లో మహంకాళి సురేష్ (38) తన హెూండా షైన్ బైక్ టీఎస్ 05 ఎఫ్ ఈ 6171 నెంబర్ గల వాహనంపై అతని భార్య మహంకాళి కవిత (30), కుమారులు మహంకాళి గౌతమ్ (12), మహంకాళి యశ్వంత్ (9) లతో కలిసి బైక్ పై తన అత్తవారింటికీ లింగావారి గూడెంకు ఎలిమినేడు నుండి బయలుదేరగా మార్గమధ్యలో దామెర శివారులో టీఎస్ 08 ఈ పి 4905 నెంబర్ గల కారు అతివేగంగా వచ్చి బైక్ ను ఢీకొనడంతో ఈ ప్రమాదంలో మహంకాళి సురేష్ అక్కడికక్కడే మరణించడం జరిగిందని తెలిపారు. మృతుడి భార్య, పిల్లలకు తీవ్ర గాయాలు కాగా మెరుగైన చికిత్స కొరకు ఎల్బీనగర్ లోని కామినేని హాస్పిటల్ కు మెరుగైన చికిత్స కోసం తీసుకు వెళ్లినట్లు తెలిపారు. జరిగిన ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలి..

కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కల మహేష్




**మునుగోడు సెప్టెంబర్ 30 (ప్రభాత సూర్య):** దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలని.. భక్తిశ్రద్ధలతో నవరాత్రులు చేసే పూజలు ఫలించి భక్తులు కోరిన కోర్కెలు నెరవేరాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కల మహేష్ ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. దేవీ నవరాత్రుల సందర్భంగా మంగళవారం మండలంలోని జక్కలవారిగూడెం గ్రామంలో శ్రీ భవాని యూత్ ఆధ్వర్యంలో కనకదుర్గమ్మ తల్లి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద ఆయన ప్రత్యేక పూజల్లో పాల్గొని మాట్లాడారు. తొమ్మిది రోజుల పాటు నియమ నిష్ఠలతో జరుపుకునే దేవీ నవరాత్రులు అంతా ప్రశాంత వాతావరణంలో మరింత ఐక్యతతో జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జక్కల సతీష్, జక్కల నవీన్ యాదవ్, జక్కల యోగేందర్,నవీన్,రోహిత్, శబరిష్, జక్కల శ్రీకాంత్, దోటి శివ,జక్కల రాకేష్, తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థలఎన్నికల నిర్వహణపై పిఓలకు ప్రత్యేక శిక్షణ




**మర్రిగూడ సెప్టెంబర్ 30 ప్రభాత సూర్య** మర్రిగూడ మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై అధికారులకు దేవరకొండ డివిజన్ అధికారి డి ఎల్ పి ఓ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఎన్నికలు సక్రమంగా నిర్వహించడంపై మాస్టర్ ట్రైన్ లు లచ్చిరాం, రజినీకాంత్ అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎన్నికల సహాయం అధికారి మునయ్య , ఎం పి ఓ రవికుమార్, బిట్టు శ్రీనివాస్ పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తాచాటాలి

**బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**

**తుర్కయంజాల్,సెప్టెంబర్ 30, ప్రభాత సూర్య:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తాచాటాలని బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం అబ్దుల్లాపూర్ మెట్ మండల అధ్యక్షుడు కొత్త కిషన్ గౌడ్ ఆధ్యర్యంలో నిర్వహించిన ముఖ్యనాయకుల సమావేశానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నాయకులు అన్ని విధాలుగా కృషిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం,కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అవినీతి,అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులతో



చర్చించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్,వార్డు మెంబెర్స్ స్థానాలను బీఆర్ఎస్ అభ్యర్థులు పూర్తిస్థాయిలో గెలుపొందేలా పార్టీ నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ప్రజాప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ తమ రెండేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు.అలాగే



కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ కార్డు గూర్చి వివరించారు.పార్టీ నాయకులు ఐక్యంగా పనిచేసి, స్థానిక ఎన్నికల్లో విజయం సాధించేందుకు కట్టుబడి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు జక్క రాంరెడ్డి,నోముల జగదీశ్,పూజారి చక్రవర్తి గౌడ్,కోట వెంకట్ రెడ్డి,తోర్పునూరి ధనుంజయ గౌడ్,చెరుకు కిరణ్ కుమార్ గౌడ్,సిక సాయికుమార్ గౌడ్,గౌరీశంకర్,రాధ కృష్ణ, రంగయ్య,సురకంటి శ్రీనివాస్ రెడ్డి, మొగుళ్ల జీవన్ రెడ్డి లతో పాటు వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శిలు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ

**జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమిక్ష సమావేశం**

**జగిత్యాల :** జగిత్యాల జిల్లాలో ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు.మంగళవారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపిటిసి, జెడ్పిటిసి , గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణకు సోమవారం రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన విషయం విధితమేనని,రెండు విడతలలో స్థానిక సంస్థలను, రెండు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో మొదటి విడతలో 10 మండలాలు, రెండవ విడుదల 10 మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల జరుగుతాయని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ అదనపు భద్రత బలగాలు ఉండేలా చూడాలని అన్నారు .ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీణ ప్రాంతాలలో అమలులోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎం.సి.సి నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలను చేపట్టి మండల అధికారులు రిపోర్ట్ అందించాలని అన్నారు.ఓటర్లను ప్రభావితం చేసేలా ఎంసిసి నిబంధనలకు విరుద్ధంగా అర్బన్ ప్రాంతాలలో, సోషల్ మీడియా ద్వారా ఉల్లంఘనలు చేస్తే వారిపై ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్దం చేశామని, సిబ్బందికి ఎన్నికల విధుల నిర్వహణ పట్ల శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు కట్టుదిట్టంగా



చేయాలని, శాంతి భద్రతలు కూడా అదుపులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.పౌలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేయాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయించాలని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామినేషన్ల స్క్రూటినీ , ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియ పై సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనల, విధులపై అధికారులకు ముందుగానే సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోటీలో ఉండే అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత బ్యాలెట్ పేపర్ల ముద్రణ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని కలెక్టర్ ఆదేశించారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని అన్నారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు ఒక నోడల్ అధికారి నియమించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా రి -పోల్ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్ , జెడ్పీ సిఈఓ గౌతమ్ రెడ్డి, డిపిఓ మదన్ మెహన్ జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ

**పెద్దపల్లి :** జిల్లాలో ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం డిసిపి కరుణాకర్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపిటిసి, జెడ్పిటి సి , గ్రామ పంచాయతీ సాధార ణ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని అన్నా రు. రెండు విడతలలో స్థానిక సంస్థలను, 3 విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని అన్నారు. జి ల్లాలో మొదటి విడతలో 7 మండలాలు, రెండవ విడుదల ఆరు మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల జరుగుతాయ ని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ అదనపు భద్రత బలగలు ఉండేలా చూడాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీ ణ ప్రాంతాలలో అమలులోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎంసిసి నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలను చేపట్టీ మండల అధికారులు రిపోర్ట్ అందించా లని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసేలా ఎంసిసి నిబంధనలకు విరుద్ధంగా అర్బన్ ప్రాంతాలలో, సోషల్ మీడియా ద్వారా ఉల్లంఘ నలు చేస్తే వారిపై ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్దం చేశామని, సిబ్బందికి



ఎన్నికల విధుల నిర్వహణ పట్ల శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని, శాంతి భద్రతలు కూడా అదుపులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పో లింగ్ కేంద్రాల ను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణ కు అవసర మైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేయాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజే షన్ ద్వారా విధులు కేటాయించాలని అన్నారు. మండల కేంద్రాలలో నామి నేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామి నేషన్ల స్క్రూటినీ, ఉప సంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియపై సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు. పోలిం గ్ రోజు పాటించాల్సిన నిబంధనల, విధుల పై అధికారులకు ముందుగానే సమగ్ర అవగాహ న కలిగి ఉండాలని అన్నారు. పోటీలో ఉండే అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత బ్యాలెట్ పేపర్ల ముద్రణ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాల ని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాల ను ముందుగానే సిద్ధం చేసుకోవాలని అన్నారు. డి స్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు ఒక నోడల్ అధికారి నియమించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా రి -పోల్ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు ఉండాలని అన్నారు. ×డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ, స్ట్రాంగ్ రూమ్, నామినేషన్ సెంటర్, పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన మేర పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అక్టోబర్ 9 నోటిఫికేషన్ విడుదల చేసిన దగ్గర నుంచి ఎస్.ఎఫ్.టి పని చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. గోదావరిఖని లోని ప్రభుత్వ డిగ్రీ ఓ పీజి కళాశాల, మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల వద్ద అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్ర శాంతంగా ఎన్నికల నిర్వహ ణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అక్రమంగా డబ్బు, మద్యం రవాణా చేస్తే తనిఖీలు చేపట్టే ఫీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ శాఖ అధికారులతో సమయంతో ఎన్నికల జరిగింది అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఏసీపీలు రమేష్, కృష్ణ రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , జెడ్పీ సిఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్య జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వట్టిపల్లి లోకన్నుల పండుగగా దుర్గాదేవి శరన్న వరాత్రి ఉత్సవాలు



**మర్రిగూడ సెప్టెంబర్ 30 ప్రభాత సూర్య** మర్రిగూడ మండలంలో వట్టిపల్లి గ్రామంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు మంగళవారం రోజున ఘనంగా నిర్వహించారు దుర్గాదేవి మండపము వద్ద అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు దుర్గాదేవి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలు చల్లగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించి పాడిపంటలు సమృద్ధిగా పండాలని పశుసంపద పెరగాలని గ్రామం అభివృద్ధి జరగాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు, దుర్గాదేవిహెూమ యాగం నిర్వహించారు అనంతరం భక్తులకు అన్న ప్రసాదం స్వీకరించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కులమత బేధాలు లేకుండా పాల్గొన్నారు

## వృద్ధ మహిళ ఇంట్లో భారీ చోరీ

**సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కృష్ణా నగర్ కాలనీలో దారుణమైన చోరీ జరిగింది. ఓ వృద్ధ మహిళ ఇంట్లో నుంచి సుమారు 40 తులాల విలువైన బంగారు బిస్కెట్లు సహా రూ. 8 లక్షల నగదు మాయమయ్యాయి . ఒంటరిగా ఉన్న మహిళను లక్ష్యంగా చేసుకుని ఈ చోరీ జరగడం స్థానికంగా కలకలం రేపింది . కుటుంబ సభ్యులు ఈ చోరీ వెనుక ఇంటిలో వృద్ధురాలి దగ్గర కేర్ టేకర్గా పనిచేస్తున్న మహిళపైనే తీవ్ర అనుమానం వ్యక్తం చేస్తున్నారు . గత మూడు నెలలుగా వృద్ధురాలి వద్ద కేర్ టేకర్గా పనిచేస్తున్న కరీమా బేగం అనే మహిళపైనే ప్రధానంగా అనుమానాలు ఉన్నా యని ఫిర్యాదు చేయడంతో సమాచారం అందుకున్న సూర్యాపేట పట్టణ పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు . అనుమానితురాలైన కరీమా బేగంను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు . ఈ భారీ చోరీకి సంబంధించి క్లూస్ టీమ్ మరియు డాగ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు ఇంట్లోనూ, పరిసర ప్రాంతాల్లోనూ ఆధారాలు సేకరిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు .

## స్థానిక ఎన్నికల కోడ్ నియమావళి పాటించాలి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల :** అన్ని రాజకీయ వర్గాల ప్రతినిధులు ఎన్నికల నియమావాళి తూ.చ తప్పకుండ పాటించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సూచించారు.మంగళవారం కలెక్టరేట్ లో రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో స్థానిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సోమవారం నుండి ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలకు సంబంధించిన గోడ వ్రాతలు, గోడ పత్రికలు, ప్లెక్సీ బ్యానర్లు తొలగించవలసిందిగా ఆయా పార్టీల ప్రతినిధులను కోరారు.ఎన్నికలు జరుగు ప్రాంతాల్లో అనుమతులు లేని సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. ఎన్నికల నిబంధనలకు లోబడి అనుమతులు తీసుకొని సమావేశాలు, గోడ వ్రాతలు, గోడ పత్రికలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా కోరారు.అదేవిధంగా రాజకీయ నేతల విగ్రహాలకు ముసుగులు వేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఏదైన సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ నెంబర్:9666234383 సంప్రదించాలని కోరారు..ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్, జడ్పీ సీఈఓ గౌతంరెడ్డి, డిపిఓ మదన్మోహన్, సంబంధిత అధికారులు, పలు రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్షానికి బలైన అవుట్డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ సభ్యుడు

**స్పందించిన అవుట్డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్**

**బాదితుడు నరసింహ కుటుంబానికి కు రూ.5 లక్షల ఆర్థిక సహాయం**

**హైదరాబాద్ :** అధికారుల నిర్లక్షానికి అవుట్డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ సభ్యుడు నరసింహ బలైనపోయారు.దీనిని అవుట్డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. స్పందించిన అవుట్డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ బాదితుడు నరసింహ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించి బాసటగా నిలిచారు.తెలంగాణ అవుట్డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ కు చెందిన నరసింహ (37 ) ఇటీవల ప్రభుత్వ నిర్ణయాల వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని ప్రాణాలు కోల్పోయారు. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ యొక్క కమిషనర్ మరియు డైరెక్టర్(అఆఓం)సర్క్యులర్ వలన (ప్రస్తుతం ఉన్న హోర్డింగ్స్ పై టాక్సలు తీసుకోకపోవడం) . ఈ కారణం తో మా సభ్యుడి వద్ద ఉన్న నాలుగు హోర్డింగ్స్ లో ఒకదాన్ని హైడ్రా అధికారులు తొలగించారు. మిగతా హోర్డింగ్స్ కూడా తొలగించబడతాయన్న భయంతో, ఆయనే స్వయంగా మిగతా మూడు హోర్డింగ్స్ ను తొలగించాల్సి వచ్చింది. ఈ పరిస్థితుల వలన ఆయనకు జీవనాధారమైన ఆదాయం పూర్తిగా కోల్పోయి, భూమి యజమానులకు రెంట్లు చెల్లించలేని పరిస్థితి ఏర్పడింది. అప్పులు ఎక్కువై, ఆర్థిక ఇబ్బందులు తీవ్రమయ్యాయి.అతని కుటుంబసభ్యులు తో కొన్ని రోజుల నుంచి నాకు గుండె దడగా ఉంది ఎం అవుతుంది అర్థం అవట్లేదు అని అతని బాధ చెప్పుకోవటం జరిగింది.ఈ ఒత్తిడితో ఆయనకు రక్తపోటు పెరగడం వల్ల మెదడులో రక్తం గడ్డ కట్టి, 18-09-2025న హయత్ నగర్లోని సన్రైజ్ హాస్పిటల్లో చికిత్స కోసం చేరారు. అయితే, చికిత్స పొందుతున్న సమయంలో వవ నెల 20 న కన్నుమూశారు.ఈ ఘటన ప్రభుత్వ నిర్ణయాల వల్ల నేరుగా జరిగిన దురదృష్టకర పరిణామంగా నిలిచింది.తెలంగాణ అవుట్డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ తరఫున నరసింహ గారి కుటుంబ సభ్యుల పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, వారికి ఆర్థిక సహాయంగా ?4,00,000/- ఫిక్స్ డిపాజిట్,లక్ష రూపాయల నగదును కుటుంబ సబ్యులకు అందజేశారు. నరసింహకు భార్య మరియు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## కరీంనగర్లో ఘనంగా పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మానం

**కరీంనగర్ :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ హోదాల్లో సుదీర్ఘకాలం పాటు విశేష సేవలందించి మంగళవారంనాడు పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ పొందిన వారిలో కరీంనగర్ సి.ఎస్.బి. లో ఎస్సైగా పనిచేసిన ఆర్.రవీందర్ రెడ్డి (42 సంవత్సరాలు), టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో లో ఏఎస్సైగా పనిచేస్తున్న ఎన్. భాస్కరచారి (42 సంవత్సరాలు), కరీంనగర్ రూరల్ పిఎస్ లో హెడ్ కానిస్టేబుల్ గా కె.వెంకటేశ్వర్లు పనిచేస్తున్న (35 సంవత్సరాలు) లు ఉన్నారు. వీరంతా తమ ఉద్యోగ జీవితంలో పోలీసు శాఖకు అంకితభావంతో సేవలందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ ఒక సాధారణ ప్రక్రియ అని, అయితే అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. పోలీసు అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని ఆయన గుర్తు

## మనమే రూటు మారుద్దాం!




న్యూఢిల్లీ

అనుకున్నదే అవుతోంది. భారత్‌ను బెదిరించడానికో.. లేక నిజంగానే అమెరికాను మళ్లీ గొప్పదేశంగా నిలపడానికో.. అమెరికన్లకే ఎక్కువగా ఉద్యోగాలు రావాలనే ఉద్దేశంతోనో.. హెచ్-1బీ వీసా దరఖాస్తు ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ ట్రంప్ తీసుకున్న నిర్ణయం బెడిసికొడుతున్నట్టు కనిపిస్తోంది! ఎందుకంటే.. వ్యాపారాలకు సెంటిమెంట్లు కాదు.. లాభాలే ముఖ్యం. ఈ క్రమంలోనే.. చాలావ రకూ అమెరికా కంపెనీలు ఈ అడ్డంకిని అధిగమించేందుకు దారులు వెతుకుతున్నాయి. 'ట్రంప్ ఇక్కడికి ఉద్యోగుల్ని రానివ్వకపోతే.. మనమే ఉద్యోగులు ఎక్కువగా దొరికే చోటుకు వెళ్దాం' అనుకుంటున్నాయి. అందులో భాగంగా.. భారత్‌లోని గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీల) నుంచి (ఆఫ్‌షోర్) కార్యకలాపాలను క్రమంగా పెంచుతున్నాయి. గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఉన్న జీసీసీల్లో సగానికిపైగా.. అంటే 1700 జీసీసీలు ఒక్క భారతదేశంలోనే ఉన్నాయి. ఐటీ, కృత్రిమ మేధ నుంచి ఔషధాలు, టీకాల అభివృద్ధి దాకా ఎన్నో రంగాలకు చెందిన అంతర్జాతీయ దిగ్గజ సంస్థల గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు మనదేశంలో ఉన్నాయి. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ముంబై, పుణె, గుర్గావ్ వంటి నగరాలు ఈ జీసీసీలకు కేంద్రాలుగా ఉన్నాయి. గూగు ల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, గోల్డ్‌మ్యాన్ శాక్స్, జేపీమోర్గాన్, షెల్, జీసీ, సీమన్స్, బోష్ వంటి దిగ్గజ సంస్థలు మనదేశంలో పెద్ద ఎత్తున జీసీసీలను ఏర్పాటు చేసుకుంటున్నాయి. అమెజాన్‌కైతే ప్రపంచంలోనే అతిపెద్ద జీసీసీ మనదేశంలోనే (అమెజాన్ ఇండియా డెవల్‌పమెంట్ సెంటర్) ఉంది. జీసీసీలంటే కేవలం ఔట్‌సోర్సింగ్ కేంద్రాలు కావు. ప్రొడక్ట్ డెవల్‌పమెంట్ నుంచి అత్యంత అధునాతన పరిశోధనల దాకా అన్ని కార్యకలాపాలూ జరుగుతాయి. ఒక్కమాటలో చెప్పాలంటే.. అంతర్జాతీయంగా తమ కార్యకలాపాలను నిరంతరాయంగా నిర్వహించుకోవడానికి కంపెనీలు ఏర్పాటు చేసుకునే వ్యవస్థలివి. బెంగళూరులో అత్యధికంగా ఐటీ జీసీసీలు ఉండగా.. హైదరాబాద్‌లో టెక్నాలజీ, డేటా, ఏఐ కంపెనీలకు సంబంధించిన జీసీసీలున్నాయి. అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలు కలిగిన సిబ్బంది దొరకడం భారత్‌లో సులువు కాబట్టే కంపెనీలు వాటిని ఇక్కడ ఏర్పాటుచేస్తున్నాయి. ట్రంప్ నిర్ణయాల నేపథ్యంలో.. ఇప్పుడా కంపెనీలన్నీ తమ కార్యకలాపాలను ఈ జీసీసీల ద్వారా మరింత విస్తరించుకునే ప్రణాళికల్లో ఉన్నాయని డెలాయిట్ ఇండియాకు చెందిన రోహన్ లోబో తెలిపారు. నిజానికి ట్రంప్ హెచ్1బీ వీసా ఫీజుల పెంపు నిర్ణయంతో సంబంధం లేకుండానే భారత్‌లోని జీసీసీల సంఖ్య భారీగా పెరుగుతుందనే అంచనాలు ఉన్నాయని.. 2030 నాటికి ప్రపంచంలోని 2200 కంపెనీల జీసీసీలు ఇండియాలో ఏర్పాటవుతాయని, జీసీసీ మార్కెట్ విలువ 10 వేలకోట్ల డాలర్లకు (దాదాపు రూ.9 లక్షల కోట్లకు) చేరుతుందని మార్కెట్ నిపుణులు అంచనా వేశారు. తాజా పరిణామాల నేపథ్యంలో అది ఇంకా జోరందుకునే అవకాశం ఉందని వారు విశ్లేషిస్తున్నారు.

## కాంగ్రెస్ పాలనలో కమీషన్లు డబుల్

బెంగళూరు

కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు పిండడంలో కాంగ్రెస్ పార్టీ బీజేపీని మించిపోయింది. గతంలో కర్ణాటకలో అధికారంలో ఉన్న బీజేపీ 40 శాతం కమీషన్లు వసూలు చేస్తోందంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేసిన కాంట్రాక్టర్లు ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు క్లియర్ చేసేందుకు అంతకు రెట్టింపు కమీషన్లు పిండుతోందని ఆరోపించారు. కర్ణాటక రాష్ట్ర కాంట్రాక్టర్ల సంఘం(కేఎస్‌సీఏ) చేసిన తాజా ఆరోపణలు రాష్ట్రంలో రాజకీయ దుమారానికి దారితీశాయి. దీన్ని అవకాశంగా తీసుకున్న ప్రతిపక్ష బీజేపీ రాష్ట్రంలోని సిద్ధరామయ్య ప్రభుత్వాన్ని ఏటీఎం సర్కార్‌గా అభివర్ణించింది.
2023 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అప్పటి బసవరాజ్ బొమ్మై నేతృత్వంలోని బీజేపీ సర్కార్ అవినీతిని ప్రధాన నినాదంగా చేసుకున్న కాంగ్రెస్ లబ్ధిపొంది అధికారాన్ని చేజిక్కించుకుంది. కాంట్రాక్టర్ల బిల్లులు క్లియర్ చేసేందుకు అప్పట్లో బీజేపీ సర్కార్ 40 శాతం కమీషన్లు తీసుకుంటే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 80 శాతం కమీషన్లు తీసుకుంటోందని కేఎస్‌సీఏ ఆరోపించింది. పెండింగ్ బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యాన్ని నిరసిస్తూ కాంట్రాక్టర్ల సంఘం ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు ఓ లేఖ కూడా రాసింది.

**ముడుపులు చెల్లిస్తేనే బిల్లుల చెల్లింపులు..**

కాంగ్రెస్ పాలనలో అవినీతి పరాకాష్ఠకు చేరుకుందని ఇటీవల సిద్ధరామయ్యకు రాసిన లేఖలో కేఎస్‌సీఏ ఆరోపించింది. బీజేపీ పాలనతో పోలిస్తే ప్రస్తుత ప్రభుత్వంలోని కనీసం 8 శాఖలలో కమీషన్లు రెట్టింపు అయ్యాయని సంఘం అధ్యక్షుడు ఆర్ మంజునాథ్, ప్రధాన కార్యదర్శి జీఎం రవీంద్ర సంతకాలతో కూడిన లేఖ పేర్కొంది. మా పార్టీ అధికారంలోకి వస్తే బిల్లులు క్లియర్ చేసేందుకు కమీషన్లు కోరబోమని ప్రతిపక్ష నాయకుడిగా అప్పట్లో మీరు(సిద్ధరామయ్య) చెప్పారు. అయితే 8 శాఖలలో కమీషన్లు రెట్టింపు అయ్యాయని తెలియచేసేందుకు చింతిస్తున్నాము అని కేఎస్‌సీఏ తన లేఖలో ఆరోపించింది. ముడుపులు చెల్లించిన బిల్లులనే ప్రభుత్వం ఆమోదిస్తోందని కూడా వారు తమ లేఖలో ఆరోపించారు.

## కక్ష సాధించాలనుకుంటే.. నన్ను ఏమైనా చేయండి

చెన్నై

తమిళనాడులోని కరూర్‌లో 41 మంది మృతి కారణమైన తొక్కిసలాట దుర్ఘటనపై 'తమిళగ వెట్రి కళగం(టీవీకే)' అధినేత విజయ్ ఎట్టకేలకు స్పందించారు. ఇలాంటి బాధాకరమైన స్థితిని తన జీవితంలో ఎన్నడూ చూసి ఎరుగనని, త్వరలోనే బాధితులను కలుసుకుంటానని చెప్పారు. కరూర్‌లో ఏం జరిగిందో ప్రజలు చూస్తూనే ఉన్నారని, త్వరలోనే అన్ని వాస్తవాలూ బయటకు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కక్ష సాధించాలనుకుంటే తనను ఏమైనా చేయాలని, కానీ తన అనుచరులను మాత్రం వదిలేయాలని ముఖ్యమంత్రి స్టాలిన్‌కు విజ్ఞప్తి చేశారు. తన రాజకీయ పయనం మరింత దృఢంగా, మరింత ధైర్యంగా కొనసాగుతుందని ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం 4 నిమిషాల 45 సెకండ్ల నిడివి కలిగిన వీడియో సందేశాన్ని విజయ్ విడుదల చేశారు. "అందరికీ నమస్కారం. నా జీవితంలో ఇలాంటి బాధాకరమైన స్థితి ని చూసి ఎరుగను. హృదయమంతా ఒకటే బాధ. నామీద పెట్టుకున్న అభిమానానికి, ఆప్యాయతకు ప్రజలకు ధన్యవాదాలు. ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని మాకిచ్చిన స్థలంలోనే ప్రచారం చేశాం. ఈ విషయంలో మేమెలాంటి తప్పూ చేయలేదు. అయినా జరగకూడనిది జరిగిపోయింది" అని విజయ్ పేర్కొన్నారు. కాగా, తన అభిమాన నటుడిపై విమర్శలు రావడంతో తట్టుకోలేని టీవీకే నేత, విల్లుపురం జిల్లా వీరపట్టు గ్రామానికి చెందిన అయ్యప్పన్(50) సోమవారం రాత్రి ఇంట్లో ఉరేసుకున్నారు.

# 68.5 లక్షల ఓటర్ల తొలగింపు

న్యూఢిల్లీ/పట్నా

వచ్చే నవంబరులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బిహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) దాదాపు 68.5 లక్షల మంది ఓటర్ల పేర్లు తొలగించింది. గత జూన్ 24న 7.89 కోట్ల మంది ఓటర్లుండగా, మంగళవారం ప్రకటించిన తుది జాబితాలో 7.42 కోట్ల మందే ఉన్నారు. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) తుది జాబితాలోనూ మరో 3.66 లక్షల మంది పేర్లను తొలగించడంతోపాటు కొత్తగా 21.53 లక్షల మందిని జత చేసింది. కేంద్రంలోని అధికార బీజేపీ ఆదేశాల మేరకే బిహార్‌లో పౌరసత్వ తనిఖీ తరహాలో ఎస్ఐఆర్ నిర్వహిస్తోందని విపక్షాలు దుమ్మెత్తిపోశాయి. కానీ, ప్రతిపక్షాల ఆరోపణలను ఈసీ నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. దీంతో పౌరసత్వ తనిఖీ తరహాలో ఎస్ఐఆర్‌ను ఈసీ నిర్వహిస్తోందని, దీనికి చట్టబద్ధత ఉందా? అని సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. కాగా, 3 నెలలు సాగిన ఎస్ఐఆర్ తర్వాత గత ఆగస్టు ఒకటో తేదీన ప్రకటించిన ఓటర్ల జాబితాలో 65 లక్షల మందిని తొలగించింది.
మృతులు, శాశ్వతంగా ఇల్లు మారిన వారు, పలు చోట్ల పేర్లు నమోదు చేసుకున్న వారు, జాడ తెలియని వారి పేర్లను పోలింగ్ బూత్ స్థాయి అధికారుల నిర్ధారణతో తొలగించినట్లు ఈసీ పేర్కొంది. ఇక, ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత ప్రకటించే అనుబంధ జాబితాతో తుది ఓటర్ల జాబితాలో స్వల్పంగా మార్పులు చేర్పులుండొచ్చునని ఈసీ వివరించింది. ఎస్ఐఆర్‌లో భాగంగా ఈసీ ఆదేశాల ప్రకారం 7.89 కోట్ల మంది ఓటర్ల జాబితాలో 2003 తర్వాత ఓటర్లుగా నమోదైన వారు పౌరసత్వంతోపాటు తమ అర్హతలను రుజువు చేసే పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది.
దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ చేపట్టనున్నట్లు గత జూన్ 24న ప్రకటించిన ఈసీ.. తొలుత వచ్చే నవంబరులో అసెంబ్లీ ఎన్నికలు జరిగే బిహార్‌లో ప్రారంభించింది. రెండు దశాబ్దాలుగా వార్షిక ఓటర్ల సవరణ మినహా తాజా ఓటర్ల జాబితాను రూపొందించేందుకే ఎస్ఐఆర్ చేపట్టామని గత జూన్ 24న ప్రకటించింది. దీనికి శరవేగంగా పట్టణీకరణ, తరచూ వలసలు, ఓటర్లుగా నమోదైన యువజనులు, మృతుల పేర్లు నివేదించకపోవడం, విదేశీ అక్రమ వలసదారుల పేర్ల నమోదు వంటి అంశాలు కారణాలని వివరించింది. ఈసీ ఆదేశాల ప్రకారం 1987 జూలై ఒకటో తేదీ నుంచి 2004 డిసెంబర్ రెండో తేదీ మధ్య జన్మించిన ఓటర్లు.. తమతోపాటు తల్లిదండ్రుల పత్రాలు సమర్పించాలి. ఈ నిబంధనలన్నీ 1955లోని పౌరసత్వ చట్టంలోనివే కావడం గమనార్హం. ఓటర్ల పౌరసత్వ తనిఖీకి ఈసీ చేపట్టిన ఎస్ఐఆర్ చట్టబద్ధతను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి.



రాజ్యాంగంలోని 326వ అధికరణం ప్రకారం ప్రస్తుతం ఓటరుగా పేరు నమోదు చేసుకునేందుకు వినియోగిస్తున్న ఫామ్-6 ప్రకారం పౌరసత్వ ధ్రువీకరణ అవసరం లేదు.

**పట్నాలో పెరిగిన 1.63 లక్షల మంది ఓటర్లు**

బిహార్ రాష్ట్ర రాజధాని పట్నా జిల్లాలో కొత్తగా 1.63 లక్షల మంది ఓటర్లు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. పట్నా జిల్లాలోని 14 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో ఆగస్టు ఒకటో తేదీన ప్రకటించిన 48.15 లక్షల మంది ఓటర్లకు ఇది అదనం. జిల్లాలో 22.75 లక్షల మంది మహిళా ఓటర్లు ఉండగా, డిఘా సెగ్మెంట్‌లో అధికంగా 4.56 లక్షల మంది ఉన్నారు.

# గంటకో రైతు.. ఉరి కొయ్యకు!

-మొదటిపేజీ తరువాయి

నిత్యకృత్యమయ్యాయి. పసిమొగ్గలపై మృగాళ్ల దాడులు తీవ్రమయ్యాయి. మొత్తంగా దేశంలో నేరాలు-ఘోరాలు రాజ్యమేలుతున్నాయి.
జాతీయ నేర గణాంక బ్యూరో (ఎన్సీఆర్బీ-2023) విడుదల చేసిన తాజా గణాంకాలే దీనికి రుజువు.
అంతేకాదు ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్యలు సామాన్యుల జీవితాలను కకావికలం చేస్తున్నాయి. ఇలా ముప్పేట దాడులతో ఒకవైపు పేద, మధ్యతరగతి ప్రజానీకం అల్లాడుతుంటే.. ప్రధాని మోదీ సహా అధికార పార్టీ నేతలందరూ ఓట్ల వేటలో బిజీగా ఉండటం సర్వత్రా విమర్శలకు తావిస్తున్నది.
జీవితానికి అన్నదాత రాజీనామా
ప్రభుత్వం నుంచి ఆసరా లేకపోవడం.. అప్పుల బాధలు తాళలేక దేశంలో గంటకు ఓ రైతన్న ప్రాణాలు తీసుకొంటున్నట్టు ఎన్సీఆర్బీ తాజా గణాంకాలను బట్టి తెలుస్తున్నది. 2023లో వ్యవసాయ రంగంలో పనిచేసే 10,700 మంది రైతులు, రైతుకూలీలు ఆత్మహత్యకు పాల్పడ్డట్టు ఎన్సీఆర్బీ నివేదిక కుండబద్దలు కొట్టింది. రైతు ఆత్మహత్యల్లో 38.5 శాతం వాటాతో బీజేపీపాలిత మహారాష్ట్ర తొలి స్థానంలో ఉండగా, 22.5 శాతం వాటాతో కాంగ్రెస్ పాలిత కర్ణాటక రెండో స్థానంలో నిలిచింది. దేశంలో వివిధ కారణాలతో 2023 ఒక్క ఏడాదిలోనే 1,71,418 మంది ఆత్మహత్యకు పాల్పడ్డట్టు నివేదిక వెల్లడించింది. ఆర్థిక సమస్యలు, కుటుంబ కలహాలు, నిరుద్యోగం తదితర సమస్యలతోనే దేశంలో ఆత్మహత్యలు పెరిగినట్టు నివేదికను బట్టి తెలుస్తున్నది.
మహిళలకు భద్రత ఏదీ?
ఎక్కడైతే మహిళలు గౌరవించబడతారో అక్కడ దేవతలు విహరిస్తారని అంటారు. అయితే, బీజేపీ పాలనలో దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. 2023 ఒక్క ఏడాదిలోనే దేశవ్యాప్తంగా 4,48,211 మంది మహిళలపై అఘాయిత్యాలు జరిగాయి. ఈ నేరాల్లో



బీజేపీపాలిత రాష్ట్రాలు టాప్-3 స్థానాల్లో ఉండటం గమనార్హం. 66,381 కేసులతో ఉత్తరప్రదేశ్ అగ్రస్థానంలో ఉండగా, 47,101 కేసులతో మహారాష్ట్ర రెండో స్థానంలో, 45,450 కేసులతో రాజస్థాన్ మూడో స్థానంలో నిలిచింది.
మహిళలపై నేరాల్లో హత్యలు, లైంగిక దాడులు, లైంగిక వేధింపులు, కిడ్నాప్‌లు, గృహహింస, వరకట్న వేధింపులు తదితరాలు ప్రధానంగా ఉన్నాయి. ఇక చిన్నారులపై జరుగుతున్న నేరాలు కూడా అంతకంతకూ పెరుగుతున్నాయి. ఒక్క ఏడాదిలోనే 1,77,335 మంది పిల్లలపై దారుణాలు జరిగాయి. 2022తో పోలిస్తే ఈ నేరాలు 9.2 శాతం మేర పెరిగాయని నివేదిక వెల్లడించింది.

**దళితులపై దాష్టీకం**

2022తో పోలిస్తే 2023లో ఎస్టీలపై నేరాలు ఏకంగా 28.8 శాతం పెరిగాయి. 2022లో ఎస్టీలపై నేరాలు 10,064గా ఉండగా, ఆ మరుసటి ఏడాది 12,960కి పెరిగాయి. 2023లో మణిపూర్‌లో జరిగిన హింసాత్మక ఘటనలతో యావత్తు ప్రపంచం విస్మయానికి గురైంది. దీనికి నిదర్శనంగా 2023లో ఎస్టీలపై ఎక్కువ నేరాలు జరిగిన రాష్ట్రాల్లో 3,399 కేసులతో మణిపూర్ అగ్రస్థానంలో నిలిచింది. ఇక, 2023లో దేశవ్యాప్తంగా 27,721 హత్యలు జరిగాయి. 2023లో 86,420 సైబర్ క్రైమ్ కేసులు నమోదయ్యాయి. 2022తో పోలిస్తే సైబర్ క్రైమ్ కేసులు 2023లో 31.2 శాతం పెరిగినట్టు తెలుస్తున్నది. ఇదిలాఉండగా 2023లో రోడ్డు ప్రమాదాల్లో 1.73 లక్షల మంది మరణించినట్టు నివేదిక వివరించింది. మొత్తంగా మోదీ ప్రభుత్వ హయాంలో నేరాలకు అడ్డాగా దేశం మారిందని, శాంతి-భద్రతలు, ప్రజా సంక్షేమం గాలిలో దీపంగా మారిందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**రైతన్న ఉసురు ఇలా**

వ్యవసాయ రంగంలో ఆత్మహత్యలు-10,700
రైతులు-4,690
రైతు కూలీలు-6,010
బలవన్మరణం ఇలా..
ఏడాదికి 10,700
నెలకు 892
రోజుకు-30
గంటకు 1 (సగటున)
ఆత్మహత్యలు ఎక్కడ ఎలా..
మహారాష్ట్ర- 38.5%
కర్ణాటక- 22.5%
ఆంధ్రప్రదేశ్-8.6%
మధ్యప్రదేశ్- 7.2%
తమిళనాడు- 5.9%

**దేశంలో నేరాలూ-ఘోరాలు**

హత్యలు-27,721
కిడ్నాప్‌లు-1,13,564
మహిళలపై దారుణాలు-4,48,211
చిన్నారులపై నేరాలు-1,77,335
సైబర్ నేరాలు-86,420

మహిళలపై నేరాలు ఎక్కడ, ఎలా?
ఉత్తరప్రదేశ్-66,381
మహారాష్ట్ర-47,101
రాజస్థాన్-45,450
పశ్చిమ బెంగాల్-34,691
మధ్యప్రదేశ్-32,342
ఆత్మహత్యలు ఇలా..
మొత్తం ఆత్మహత్యలు 1,71,418
లక్ష కంటే తక్కువ ఆదాయం ఉన్న వారిలో ఆత్మహత్యలు- 1,13,416
ఆత్మహత్యల్లో టాప్-5 రాష్ట్రాలు
మహారాష్ట్ర-22,687
తమిళనాడు-19,483
మధ్యప్రదేశ్-15,662
కర్ణాటక-13,330
పశ్చిమ బెంగాల్-12,819
ఆత్మహత్యలకు ప్రధాన కారణాలు
కుటుంబ సమస్యలు-31.9 శాతం
ఆరోగ్య సమస్యలు-19 శాతం
ఆల్కహాల్, డ్రగ్స్-7 శాతం
పెండ్లి సంబంధిత సమస్యలు-5.3 %
ప్రేమ వ్యవహారాలు-4.7 శాతం

**నిరుద్యోగుల సూసైడ్లు**

కేరళ-2,191
మహారాష్ట్ర-2,070
తమిళనాడు-1,601
ఉత్తరప్రదేశ్-1,295
నెత్తురోడిన రహదారులు
రోడ్డు ప్రమాదాలు 4,64,029
మృతులు 1,73,826
క్షతగాత్రులు 4,47,969
సాయంత్రం 6-9 గంటల మధ్య ప్రమాదాలు 95,984
మృతుల్లో ఎవరు ఎంతమంది
ద్విచక్రవాహనదారులు 79,533
పాదచారులు 27,586
కార్లు, జీపులు 24,776

**రోడ్డు ప్రమాదాలకు కారణాలు**

ఓవర్ స్పీడ్
ర్యాష్ డ్రైవింగ్
మలుపుజి
ఓవర్ టేకింగ్
ఏ నగరంలో ఎంతమంది మృతులు
ఢిల్లీ-1,457
బెంగళూరు-915
జైపూర్-848

## కరూర్ దుర్ఘటనపై అనుమానాలున్నాయి


చెన్నై

తొక్కిసలాటకు దారితీసిన పరిస్థితులను పరిశీలించేందుకు ఎన్డీయే ఎంపీల కమిటీ మంగళవారం కరూర్ వచ్చింది. ప్రత్యక్ష సాక్షులతో మాట్లాడింది. రోడ్డు వెడల్పు తక్కువగా ఉండటం, భారీగా జనం రావడంతో దుర్ఘటన చోటుచేసుకున్నట్లు కొందరు సాక్షులు చెప్పారు. విజయ్ ప్రసంగించడం ప్రారంభించిన 3, 4 నిమిషాల్లోనే జనంలో ఒకరి తర్వాత ఒకరు స్పృహతప్పి పడిపోవడం మొదలైందని మరొకరు చెప్పారు. రద్దీలోకి అంబులెన్సులు రావడం అసాధారణ పరిస్థితికి కారణమైందని తెలిపారు. అనంతరం ఎంపీల బృందం కన్వీనర్ హేమమాలిని విలేకరులతో మాట్లాడుతూ... పెద్ద నటుడి ప్రచారానికి చిన్నపాటి రోడ్డును కేటాయించడం న్యాయం కాదన్నారు. పోలీసులు విశాలమైన స్థలాన్ని కేటాయించి ఉంటే ఇలా జరిగేది కాదని, తొక్కిసలాట ఘటనపై



అనుమానాలున్నాయని చెప్పారు. కమిటీలో ఎంపీలు అనురాగ్ ఠాకుర్, తేజస్విసూర్య, బ్రజ్‌లాల్, శ్రీకాంత్ శిందే (శివసేన), అపరాజిత, రేఖాశర్మ, పుట్టా మహేశ్‌కుమార్(తెదేపా) ఉన్నారు. అనురాగ్ ఠాకుర్ మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో విచారణ అవసరమన్నారు. త్రుటిలో తప్పిన ప్రమాదం: అంతకుముందు కోయంబత్తూర్ నుంచి 10 కార్లలో బృంద సభ్యులు, భాజపా నేతలు కరూర్ బయలుదేరారు. హేమమాలిని, అనురాగ్ ఠాకుర్, నయినార్ నాగేంద్రన్ ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. కేజీ పుదూర్ చిన్నియంపాళయంలో ముందు వెళ్తున్న కారు డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో దానిని వీరి కారు ఢీకొట్టింది. ఎవరికీ గాయాలు కాలేదు.

# పల్లెల్లో సందడి




-మొదటిపేజీ తరువాయి

మండల పరిషత్ ఎన్నికలు ముందుగా రాజకీయ పార్టీల గుర్తులపై రెండు దశల్లో జిల్లా, మండల పరిషత్ ఎన్నికలు జరగనుండడంతో.. ఆయా సీట్లలో పోటీ చేయాలని ఉవ్విళ్లూరుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ తదితర పార్టీల నేతలు, కార్యకర్తలు టికెట్ల కోసం తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఆయా స్థానాలకు ముందుగానే రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఆ మేరకు ఓటర్లకు చేరవయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు.
పోటీకి ఎంపిక చేసుకున్న స్థానాల్లో ప్రజలను కలుసుకోవడం, పలానా స్థానం నుంచి పోటీ చేస్తున్నట్టుగా వారికి తెలిసేలా ప్రాథమిక ప్రచార నిర్వహణపై దృష్టి పెడుతున్నారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ టికెట్ల విషయంలో ముందుగా రాజకీయ పార్టీల జిల్లా స్థాయి నాయకత్వాలను ఒప్పించే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు.
ఎన్నికలకు ఎంత మొత్తం ఖర్చు పెట్టాల్సి వస్తుందోనని అంచనాలు వేసుకుంటున్నారు. ఎలాగైనా టికెట్ సాధించి రాజకీయంగా ఎదగాలనే తమ కలను సాకారం చేసుకోవాలని భావిస్తున్నారు. ఇలావుండగా సోమవారం నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో దీని అమలుపై అధికారులు దృష్టి కేంద్రీకరించారు.

**రెండు స్థానాలకూ పోటీ చేయొచ్చు!**

ఒక అభ్యర్థి జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలు రెండింటికీ ఏకకాలంలో పోటీ చేయొచ్చని రాష్ట్ర ఎన్నికల కమిషన్ వర్గాలను బట్టి తెలుస్తోంది. ఈ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజాపరిషత్ ఓటర్ల జాబితాలో ఓటరుగా నమోదై ఉండాలి. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే వరకే మండల, జిల్లా పరిషత్ ఓటరు జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపులకు అవకాశం ఉంటుంది. నోటిఫికేషన్ జారీ అయ్యాక ఎలాంటి అవకాశం ఉండదు. జెడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేసే వారు ఆ జిల్లాలోని గ్రామీణ ఓటరుగా నమోదై ఉండాలి. జిల్లా ఓటరుకు జిల్లాలోని ఏ జెడ్పీటీసీ స్థానం నుంచి అయినా పోటీ చేసేందుకు అవకాశం ఉంటుంది. అదేవిధంగా ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీచేసే వారు సంబంధిత మండలం ఓటరై ఉండాలి. ఆ ఓటరు ఆ మండలంలోని ఏ ఎంపీటీసీ స్థానం నుంచైనా పోటీ చేసేందుకు (రిజర్వేషన్ స్థానం వర్తింపును బట్టి) అవకాశం ఉంటుంది.

**21 ఏళ్లు పూర్తై ఉండాలి**

నామినేషన్ల పరిశీలన తేదీ నాటికి అభ్యర్థి 21 ఏళ్ల వయసు పూర్తిచేసుకుని ఉండాలి
ఎస్టీలకు రిజర్వ్ చేసిన స్థానాల్లో పోటీ చేయాలంటే.. తెలంగాణకు సంబంధించి షెడ్యూల్డ్ తెగలుగా ప్రకటించిన ఏదేని ఒక కులం, తెగకు (కమ్యూనిటీకి) చెందినవారై ఉండాలి. ఎస్టీలు ఏ వర్గానికి రిజర్వ్ కాని సీటు (జనరల్)కు కూడా పోటీ చేయొచ్చు.
ఎస్సీలు, బీసీలకు రిజర్వ్ చేసిన స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన షెడ్యూల్డ్ కులాలు లేదా వెనుకబడిన తరగతులుగా ప్రకటించిన ఏదైనా సామాజిక వర్గానికి చెందినవారై ఉండాలి. ఈ వర్గాల వారు కూడా ఏ విధంగానూ రిజర్వ్ కాని స్థానాలకు పోటీ చేయొచ్చు.
మహిళలకు రిజర్వ్ చేసిన సీట్లలో వారే పోటీ చేయాలి. జనరల్ కేటగిరీ సీటుకు కూడా మహిళలు పోటీ పడొచ్చు.

**శిక్ష పడితే అనర్హులు**

క్రిమినల్ కోర్టు ద్వారా శిక్ష పడితే జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానానికి పోటీ చేసేందుకు అనర్హులు. శిక్ష ముగిసిన తేదీనుంచి ఐదేళ్ల పాటు అనర్హత వర్తిస్తుంది.
1955 పౌరహక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం శిక్ష పడినవారు కూడా అనర్హులు.
2018 తెలంగాణ పంచాయతీరాజ్ చట్టంలోని 22, 23, 24 సెక్షన్ల ప్రకారం అనర్హులై ఉండకూడదు.
మతస్థిమితం లేనివారు, చెవిటి లేదా మూగవారు అనర్హులు
దివాలా తీసిన లేదా దివాలా నుంచి వెలుపలికి రాని వ్యక్తిగా కోర్టు నిర్ణయించినవారు లేదా అందుకు (ఇన్‌సాల్‌వెన్సీ) దరఖాస్తు చేసుకున్న వారు అనర్హులు.
మండల, జిల్లా పరిషత్ లేదా ఏదైనా రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వాల ద్వారా చేపట్టిన ఏదైనా పనికి సంబంధించిన కాంట్రాక్ట్ పొందినవారు, అందులో భాగస్వామ్యం ఉన్నవారు అనర్హులు.
ఏదైనా పారితోషికం పొందుతూ గ్రామ పంచాయతీ తరపున లేదా దానికి వ్యతిరేకంగా లీగల్ ప్రాక్టీషనర్‌గా పనిచేస్తున్న వారు అనర్హులు.
1973 నేర శిక్షా స్మృతి ప్రకారం మేజిస్ట్రేట్‌గా ఆ గ్రామంలోని ఏదైనా ప్రాంతంపై అధికార పరిధి కలిగి ఉన్నవారు అనర్హులు.
ప్రస్తుతం లేదా గత ఆర్థిక సంవత్సరంలో గ్రామ పంచాయతీకి బకాయి పడి, ఆ బకాయి చెల్లించాలని బిల్లు/నోటీస్ ద్వారా తెలియజేసినా నిర్ణీత గడువులోగా బకాయిలు చెల్లించని వారు అనర్హులు.
గ్రామ సహాయకునిగా (వీఆర్ఓ)గా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారి లేదా ఉద్యోగిగా కానీ లేదా స్థానిక సంస్థల్లో, ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం పొందుతున్న ఏదైనా సంస్థల్లో ఉద్యోగిగా ఉన్నవారు అనర్హులు. పార్లమెంట్ లేదా అసెంబ్లీ ద్వారా చట్టబద్ధత పొందిన ఏదైనా సంస్థలో కార్యవర్గ సభ్యుడిగా ఉండకూడదు. అవినీతికి పాల్పడినందుకు కేంద్రం లేదా ఏదైనా రాష్ట్ర ప్రభుత్వ సర్వీసు నుంచి తొలగింపబడిన వారు తొలగించిన తేదీ నుంచి అయిదేళ్ల వరకు పోటీకి అనర్హులు.
గతంలో జరిగిన గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి ఎన్నికల ఖర్చు వివరాలను సమర్పిచనందుకు, సరైన పద్ధతిలో సమర్పించనందుకు ఎన్నికల సంఘం ద్వారా అనర్హులుగా ప్రకటించినవారు పోటీకి అనర్హులు.

**బ్యాంకు ఖాతా తెరవాల్సిందే..**

ఎన్నికల వ్యయ పర్యవేక్షణకు వీలుగా ఎన్నికల్లో చేసే ఖర్చు వివరాల నిమిత్తం ప్రతీ అభ్యర్థి ప్రత్యేకంగా ఏదో ఒక జాతీయ బ్యాంకులో ఖాతా తెరవాలి. అభ్యర్థి నామినేషన్ దాఖలు చేయడానికి కనీసం ఒకరోజు ముందుగా ఈ ఖాతా తెరిచి ఉండాలి. నామినేషన్ దాఖలు సమయంలో సంబంధిత రిటర్నింగ్ అధికారికి లిఖితపూర్వకంగా ఈ బ్యాంక్ ఖాతా వివరాలు తెలియజేయాలి. ఆ ఖాతానుంచే అభ్యర్థి తన మొత్తం ఎన్నికల వ్యయాన్ని ఖర్చు చేయాలి. అభ్యర్థి తన సొంత నిధులతో పాటు ఎన్నికల కోసం ఇతరుల నుంచి వచ్చే నిధులను కూడా ఈ ఖాతాలోనే జమ చేసి ఖర్చు చేయాల్సి ఉంటుంది. తమ రోజువారీ ప్రచార ఖర్చుకు సంబంధించిన లెక్కలు చూపించాలి. అభ్యర్థుల ఎన్నికల వ్యయ వివరాలను పర్యవేక్షించే బాధ్యతను ఎంపీడీఓలకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) అప్పగించింది.

## 5వ తేదీ నాటికి అభ్యర్థుల పేర్లు పంపండి

-మొదటిపేజీ తరువాయి

మహేశ్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. రేవంత్ మాట్లాడుతూ అన్ని రకాలుగా పరిశీలించి గెలిచే అవకాశాలున్న అభ్యర్థులను 6, 7 తేదీల్లో పీసీసీ ఎంపిక చేస్తుందని వివరించారు. ఎక్కడా చిన్న పొరపాటు కూడా చేయవద్దని, గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మంత్రులకు సీఎం సూచించినట్లు సమాచారం. ఇప్పటి నుంచే ప్రచారంపై నేతలంతా దృష్టిపెట్టాలని ఆయన చెప్పినట్లు నేతలు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని రేవంత్‌రెడ్డి సూచించారని పార్టీవర్గాలు వెల్లడించాయి.

**ఏకాభిప్రాయంతో అభ్యర్థుల ఎంపిక: మహేశ్‌కుమార్‌గౌడ్**

బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు, జీఓ జారీతో వెనుకబడిన వర్గాలకు జరిగే మేలు గురించి చెప్పాలని నిర్ణయించినట్లు మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. అన్ని జడ్పీటీసీ స్థానాలకు జిల్లా ముఖ్యనేతలు ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఎంపిక చేయాలని, ఎక్కడైనా భిన్నాభిప్రాయాలు తలెత్తితే పీసీసీ తుది నిర్ణయం తీసుకుంటుందని ఆయన వివరించారు. అభ్యర్థుల ఎంపిక మొదలుకుని ప్రచారం, గెలుపు వరకు అందరూ సమష్టిగా పనిచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఎంపీటీసీ స్థానాలకు ఎక్కడికక్కడ జిల్లా నేతలే అభ్యర్థులను ఎంపిక చేయాలని, ఎక్కడైనా పోటీ అధికంగా ఉంటే పీసీసీ దృష్టికి తేవాలని సమావేశంలో నిర్ణయించినట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. నామినేషన్ల స్వీకరణ ప్రారంభమయ్యేలోగా అభ్యర్థుల ఎంపిక పూర్తి చేయాలని పార్టీ యోచిస్తోంది.

## వంద శాతం పంటల సాగు

ఈ వానాకాలంలో పంటల సాగు వంద శాతం పూర్తయింది. రాష్ట్రంలో సాధారణ సాగు విస్తీర్ణం 1,32,44,305 ఎకరాలు కాగా... ఇప్పటివరకు 1,33,09,765 ఎకరాల్లో పంటలు సాగుచేసినట్లు వ్యవసాయశాఖ నివేదికలో వెల్లడించింది. సుమారు 133.10 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ పంటలు సాగుచేయటం ద్వారా సాధారణం కంటే 0.5 శాతం విస్తీర్ణం ఈసారి పెరిగింది. ప్రధాన పంటలైన వరి 67.31 లక్షల ఎకరాల్లో, పత్తి 45.95 లక్షల ఎకరాల్లో, మొక్కజొన్న 6.45 లక్షలు, సోయాబీన్ 3.62 లక్షల ఎకరాల్లో సాగుచేశారు. మిగిలిన విస్తీర్ణంలో పప్పు ధాన్యాలు, నూనె గింజ లు, ఇతర పంటలు సాగుచేశారు. నిరుడు ఖరీఫలో 129 లక్షల ఎకరాల్లో మాత్రమే రైతులు పంటలు సాగుచేసినట్లు నివేదికలో పేర్కొన్నారు. ఇక ఖరీఫ్ కొనుగోళ్ల సీజన్ అక్టోబరు 1 నుంచి ప్రారంభమవుతుంది. కేంద్ర ప్రభుత్వం ధాన్యం సేకరణ కూడా దేశవ్యాప్తంగా అక్టోబరు నుంచే శ్రీకారం చుడుతుంది. ధాన్యం సేకరించే ఎఫ్‌సీఐ అయినా, పత్తి కొనుగోళ్లు చేసే సీసీఐ అయినా... రాష్ట్రంలో వరి, పత్తి కాకుండా మొక్క జొన్న, జొన్న, సోయాబీన్ లాంటి ఇతర పంటలను కొనుగోలుచేసే మార్క్‌ఫెడ్ కూడా అక్టోబరు నుంచి ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ప్రారంభిస్తాయి. అయితే నిజామాబాద్, నల్లగొండ జిల్లాల్లో ముందస్తుగా ధాన్యం వస్తే... కొనుగోలు కేంద్రాలు తెరవాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నుంచి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు వెళ్లాయి. ధాన్యం సేకరణకు రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తోంది. అయితే, పత్తి కొనుగోళ్లకు సంబంధించి ఇంకా స్పష్టత రాలేదు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ప్రారంభం అవుతున్నా.. ఎప్పుడు కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామనే విషయాన్ని సీసీఐ వెల్లడించలేదు. జాబ్ వర్క్ కోసం సీసీఐ పిలిచిన టెండర్లలో కూడా జిన్నింగ్, ప్రెస్సింగ్ మిల్లర్లు పాల్గొనలేదు. ఈ అంశంపై రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తాజాగా దృష్టిసారించారు. పత్తి కొనుగోళ్లపై కొద్దిరోజుల్లో స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి.

## పర్సంటేజీల దెబ్బకు కాంట్రాక్టర్లు పరార్!

సిద్దిపేట

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పర్సంటేజ్‌లకు భయపడి టెండర్లు వేసేందుకు కాంట్రాక్టర్లు భయపడుతున్నారని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. పైసలు లేవంటూనే మల్లన్నసాగర్ నుంచి మూసీకి నీళ్లు తరలించేందుకు రూ. 7 వేల కోట్లతో ప్రాజెక్టు ప్రారంభించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఢిల్లీకి మూటలు కట్టేందుకు, కాంట్రాక్టర్ల దగ్గర కమీషన్లు తీసుకునేందుకు, బీహార్ ఎన్నికలకు పంపేందుకు ఉన్న పైసలు ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేసేందుకు లేవా? అని ప్రశ్నించారు. మంగళవారం సిద్దిపేటలో కాంగ్రెస్ బాకీ కార్డులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హరీశ్‌రావు మాట్లాడుతూ ప్రతి ఇంటికి కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేయాలని పార్టీ క్యాడర్‌కు పిలుపునిచ్చారు. రేవంత్‌రెడ్డి ఊరూరా బెల్టుషాపులు, మైక్రో బ్రూవరీలు పెట్టి రాష్ట్రాన్ని తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని మండిపడ్డారు. ప్రతి రైతుకు కాంగ్రెస్ పార్టీ రూ. 75 వేల రైతుబంధు, ప్రతి మహిళకు రూ. 55 వేలు బాకీ పడినట్టు చెప్పా రు. కాంగ్రెస్ పార్టీ మోసాలపై ప్రతి ఇంట్లోనూ చర్చ జరగాలని పేర్కొన్నారు. రైతుబంధు కింద తాము రూ 15 వేలు ఇస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి పోయిన వానకాలం మొత్తానికే ఎగ్గొట్టారని, యాసంగిలో మూడెకరాల వారికి ఇచ్చి మిగతా వారికి ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు ఉన్నాయని రూ. 12వేలు ఇచ్చారని పేర్కొన్నారు. కౌలు రైతుకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. రాష్ట్రంలో సీలింగ్ ఉందని, 54ఎకరాల కంటే ఎవరికీ ఎక్కువ భూమి లేదని వివరించారు. 25 ఎకరాలు ఉన్నవారు మూడు శాతం మాత్రమేనని పేర్కొన్నారు. రూ. 4 వేల పెన్షన్ ఈ రోజుకూ ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

**రేవంత్‌రెడ్డివి గజనీకాంత్ మాటలు**

రేవంత్‌రెడ్డివి గజనీకాంత్ మాటలని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. గాంధీల పేరు చెప్పి బాండ్ పేపర్ రాసిచ్చి ఇంటింటికీ పంచారని, వంద రోజుల్లో అమలు చేస్తామన్న గ్యారెంటీలు 700 రోజులైనా ఒక్క హామీ నెరవేర్చలేదని మండిపడ్డారు. అందుకే ఈ బాకీకార్డు విడుదల చేస్తున్నట్టు తెలిపారు. మాట్లాడితే మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్తున్నారని, ఎవరైనా అయ్యారా? అని ప్రశ్నించారు. మహాలక్ష్మి కింద ఇస్తామన్న రూ. 2,500, తులం బంగారం ఏమైందని నిలదీశారు.

**భరోసా కార్డులు ఒక్కరికైనా ఇచ్చారా?**

విద్యార్థులకు ఇస్తామన్న రూ. 5లక్షల భరోసా కార్డు ఒక్కరికైనా ఇచ్చారా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రెండు లక్షల ఉద్యోగాలు అన్నారని, కనీసం 5 వేల ఉద్యోగాలైనా ఇచ్చావా? అని రేవంత్‌రెడ్డిని నిలదీశారు. నిరుద్యోగ భృతి కింద రూ. 4 వేలు ఇస్తామని హుస్నాబాద్‌లో ప్రియాంకగాంధీ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. మార్పుమార్పు అని నమ్మించి ఏమార్చి రేవంత్‌రెడ్డి ప్రజల గొంతు కోశారని విమర్శించారు. 9 ఏండ్లలో కేసీఆర్ రూ. 20 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించారని, దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. కండ్లుండీ చూడలేని కబోదులు కాంగ్రెస్ పార్టీ నాయకులని మండిపడ్డారు.

**బ్రేక్‌ఫాస్ట్ బంద్ పెట్టిందెవరు?**

తమిళనాడు ప్రభుత్వం విద్యార్థులకు పొద్దున్నే టిఫిన్ పెడుతున్నదని రేవంత్‌రెడ్డి పొగిడారని, మరి కేసీఆర్ ప్రారంభించిన బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అధికారంలోకి వచ్చాక బంద్‌పెట్టింది ఎవరని హరీశ్‌రావు ప్రశ్నించారు. గ్రీన్ చానల్‌పెట్టి హాస్టళ్లకి నిధులు విడుదల చేస్తానన్నారని, కానీ కనీసం తిండిపెట్టే పరిస్థితే లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఫ్యూచర్ సిటీకి ఆరు లేన్ల రోడ్డ వేస్తారట కానీ, ఉన్న రోడ్లును మాత్రం పట్టించుకోవడం లేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. సమావేశంలో సిద్దిపేట నియోజకవర్గంలోని ముఖ్యనాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ ఆచార్య!

హైదరాబాద్

గత దశాబ్ద కాలంగా విద్యార్థుల పంథా మారుతోంది. విద్యాబుద్ధులు నేర్పే గురువు స్థానాన్ని ఆన్‌లైన్ యాప్‌లతో భర్తీ చేసుకుంటున్నారు. కాలేజీ స్థాయిలో పాఠాలు వినడమూ కష్టమవుతోంది. ముఖ్యంగా కోవిడ్ తర్వాత పిల్లలు ఆన్‌లైన్ పాఠాలకు అలవాటు పడ్డారు. అకడమిక్ పాఠమైనా, మరో ఇతర అంశమైనా సెర్చ్ ఇంజిన్‌కే ప్రాధాన్యమిస్తున్నారు. పాఠశాల స్థాయి నుంచి ఉన్నత విద్య వరకూ ఇదే ట్రెండ్ కొనసాగుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకునే యాప్‌లు కూడా అందుబాటులోకి వస్తున్నాయి. విస్తృతమైన సమాచారం (కంటెంట్)తో ఇవి విద్యార్థులను ఆకర్షిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాయి. విద్యార్థులు ఐఐటీ ముంబై, మద్రాస్ సంస్థలు ఇటీవల జరిపిన పరిశోధనలో ఈ విషయం వెల్లడైంది. కాలేజీలో మాస్టార్ పేరు తెలియని వాళ్ళు కూడా, ఆన్‌లైన్ యాప్‌ల పేర్లు ఇట్టే చెప్పేస్తున్నారనేది పరిశోధన సారాంశం. పాఠశాల విద్యలో నూటికి 68 మంది, ఉన్నత విద్యలో 83 మంది ఆన్‌లైన్ ద్వారా నేర్చుకోవడానికే మొగ్గుచూపుతున్నారు. మ్యాథ్స్‌లో మూ ల్యాంకనలకు, ఫిజిక్స్‌లో మ్యాగ్నటిక్ డైమెన్షన్స్, కెమిస్ట్రీలో కెమికల్ రియాక్షన్స్, బోటనీలో బయలాజికల్ క్లాసిఫికేషన్‌కు ఆన్‌లైన్ శోధనే బెస్ట్ అంటున్నారు. అధ్యాపకుడు చెప్పే దానికన్నా మెరుగైన సబ్జెక్ట్ నాలెడ్జ్ అందుతోందని చెబుతున్నారు.

**ఆన్‌లైన్‌తో దీర్ఘకాలిక జ్ఞాపకశక్తి**

మెదడులో ముఖ్య భాగం న్యూరాన్ వ్యవస్థ. జ్ఞాపక శక్తికి ఇది కీలకం. ఈ వ్యవస్థ ఇప్పుడు ఆన్‌లైన్ చదువుకు అలవాటు పడుతోందని పరిశోధనల్లో తేలింది. ఆన్‌లైన్‌లో చదవడం వల్ల హిప్పో కాంపస్ (జ్ఞా పకశక్తిని నిల్వ చేయడం)కు సంబంధించి మెరుగైన ఫలితాలు ఇస్తోందని కెనడా యూనివర్సిటీ శాస్త్రవేత్త జాన్ విలియం ఇటీవల వెల్లడించారు. స్కూల్ లేదా కాలేజీలో చదివిన విషయం మెదడులో తాత్కాలిక జ్ఞాపక శక్తిగా ఉంటోందని, ఆన్‌లైన్ ద్వారా చదివేటప్పుడు మెదడులోని న్యూరాన్ వ్యవస్థ తేలికగా దీన్ని దీర్ఘకాలిక జ్ఞాపక శక్తిగా మారుస్తోందనీ ఆయన పరిశోధనలో తేలింది. క్లాస్ రూంలో పాఠం వినేప్పుడు సిగ్నల్ వ్యవస్థ అయిన మెదడు రసాయన చర్య కారణంగా కొంత ఒత్తిడి గురవుతోందని, అయితే ఆన్‌లైన్‌లో ఏకాగ్రత వల్ల సున్నితంగా మెదడు పొరల్లోకి



విషయం చేరుతోందని గత ఏడాది ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ పరిశోధనల్లో తేలింది. ఈ నేపథ్యంలోనే విద్యార్థులు క్లాస్ రూం బోధన కన్నా, ఆన్‌లైన్ చదువు తేలికగా ఉందని భావిస్తున్నారు. అయితే, సబ్జెక్టుకు సంబంధించి వచ్చే సందేహాలు ఆన్‌లైన్‌లో నివృత్తి చేసుకునే క్రమంలో కొంత గందరగోళానికి గురవుతున్నారు. చాట్ జీపీటీ, ఇతర బ్రౌజర్లు విభిన్న సమాచారాన్ని అందిస్తుండటమే ఇందుకు కారణం.

**ఈ%-%పాఠాలు.. ఎన్నో యాప్‌లు**

**ఈ%-%పాఠశాల:**

ఎన్‌సీఈఆర్‌టీ, సీఐఈటీ ఆధ్వర్యంలో నడిచే ఈ%-%పాఠశాల పాఠ్యపుస్తకాలు, ఆడియో, వీడియో, ఇతర విద్యా వనరులను అందిస్తోంది.

డౌట్‌నట్ :


గణితం, అణుశాస్త్రానికి సంబంధించిన సందేహాలను ఇది దృశ్యరూపాల్లో ఆప్‌లోడ్ చేసి అందిస్తోంది. ఈ యాప్ ద్వారా వీడియోలతో కూడిన అర్థవంతమైన సమాధానాలు పొందే వీలుంది.

**అన్‌అకాడమీ:**

జేఈఈ, నీట్, యూపీఎస్‌సీ, ఎస్సెస్సీ వంటి పోటీ పరీక్షలకు ఉద్దేశించి దీన్ని రూపొందించారు. ప్రశ్నలకు సమాధానాలు, ఆన్‌లైన్ పరీక్ష విధానం, నిష్ణాతులైన అధ్యాపకుల లెక్చర్స్ ఇందులో ఉంటున్నాయి. ఎక్కువ మంది విద్యార్థులు దీన్ని అనుసరిస్తున్నారు. నీట్, జేఈఈ కోసం అమెజాన్ అకాడమీ కూడా పనిచేస్తోంది. ఇక యూనివర్సల్ బోధన పద్ధతులతో ఖాన్ అకాడమీ ప్రాక్టికల్ విద్య బోధనతో ఆన్‌లైన్ రంగంలో విద్యార్థులను ఆకర్షిస్తోంది. స్థానిక భాషల్లో ప్రోగ్రామింగ్ చేసిన గువీ, టెక్ డేటా సైన్స్ నైపుణ్యాలతో ఎడ్యురేకా వంటి యాప్‌లు కూడా అందుబాటులో ఉన్నాయి

**ఆన్‌లైన్ బోధనకే పరిమితం కాకూడదు**

కాలానుగుణంగా వస్తున్న మార్పులతో ఆన్‌లైన్ విద్యా విధానం అనివార్యమైంది. అదనపు స్కిల్స్, సమాచారం కోసం ఆన్‌లైన్‌కు వెళ్ళడం మంచిదే. కానీ ఆన్‌లైన్ బోధనకే పరిమితం కావడం సరైన విధానం కాదు. దీనివల్ల క్లాస్ రూం కనెక్టివిటీ పోతుంది. అందువల్ల అంతర్జాతీయ టెక్నాలజీని అందిపుచ్చుకోవడంతో పాటు, సంప్రదాయ అకడమిక్ బోధన పద్ధతులపైనా దృష్టి పెట్టాలి.




## ప్రశాంత్ వర్మ సినిమా.. శుక్రాచార్యుడిగా ప్రముఖ నటుడు

'హనుమాన్' సినిమా తర్వాత దర్శకుడు ప్రశాంత్ వర్మ 'జై హనుమాన్'తో బిజీగా ఉన్నారు. అయితే, ఇదే చిత్రంతో పాటు ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ లో అధీర, మహాకాళి మూవీస్ కూడా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా మహాకాళి చిత్రం నుంచి ఒక అప్‌డేట్ ఇచ్చారు. శుక్రాచార్యుడిగా అక్షయ్ ఖన్న నటించనున్నట్లు అధికారికంగా ప్రకటిస్తూ ఒక పోస్టర్‌ను విడుదల చేశారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా మహాకాళి సినిమాని చాలారోజుల క్రితమే ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్‌కు ప్రశాంత్ వర్మ స్టోరీ మాత్రమే అందిస్తున్నారు. దర్శకురాలు పూజ కొల్లూరు తెరకెక్కిస్తున్నారు. అక్షయ్ ఖన్నా రీసెంట్‌గా వచ్చిన ఛావా సినిమాలో ఔరంగజేబు పాత్రలో మెప్పించిన విషయం తెలిసిందే. ఇండియాలోనే తొలి లేడీ సూపర్ హీరో మూవీగా మహాకాళి రానుందని ప్రచారం జరుగుతుంది.




## కాంతార హీరోయిన్ రుక్మిణి వసంత్ అడ్వెంచరస్ సర్ఫింగ్.. ఎక్కడికెళ్లిందో మరి..!

కొన్ని రోజులుగా కన్నడ, తెలుగుతోపాటు పాన్ ఇండియా స్థాయిలో మార్మోగిపోతున్న పేరు రుక్మిణి వసంత్ దీనిక్కారణం ఈ బెంగళూరు భామ నటిస్తోన్న కాంతార చాప్టర్ 1. అక్టోబర్ 2న ఈ చిత్రం వరల్డ్‌వైడ్‌గా కన్నడ, తెలుగుతోపాటు పలు ప్రధాన భారతీయ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇటీవలే విడుదల చేసిన కాంతార ట్రైలర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వస్తుండగా.. ఇందులో రుక్మిణి వసంత్ కనకవతి పాత్రలో కనిపించబోతున్నట్టు తెలియజేశారు మేకర్స్. కాగా ఇన్ని రోజులుగా షూటింగ్ కమిట్‌మెంట్స్, ప్రమోషన్స్‌తో బిజీబిజీగా గడిపిన రుక్మిణి వసంత్ కాంతార చాప్టర్ 1 విడుదలకు ముందు కాస్త రిలాక్సింగ్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. బ్లాక్ సూట్ స్పోర్ట్స్ వేర్‌లో సముద్రతీరనా సర్ఫింగ్ చేసింది. సముద్ర అలలు సాగర తీరానికి ఉధృతంగా కొట్టుకువస్తున్నా ఏ మాత్రం భయపడకుండా స్నగ్ డైవింగ్ సూట్‌లో అడ్వెంచరస్ రైడ్ చేసి ఔరా అనిపిస్తోంది. సర్ఫ్‌బోర్డుపై ప్రొఫెషనల్ అథ్లెట్‌లా చాలా కాన్ఫిడెంట్‌గా రైడ్ చేసింది. ఫ్యామిలీతో కలిసి బీచ్ తీరాన సరదాగా షికారు చేసింది.

## 'ఆర్యన్' టీజర్ అప్డేట్ ఇచ్చిన మేకర్స్

కోలీవుడ్ హీరో విష్ణు విశాల్ ఏకంగా ఆరు భారీ ప్రాజెక్టులను లైన్‌లో పెట్టి ఫుల్ బిజీ బిజీగా గడుపుతున్నాడు. విభిన్న కథలు ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాడు. విష్ణు విశాల్ నటిస్తున్న సినిమాల్లో 'ఆర్యన్' ఒకటి. ప్రవీణ్ దర్శకత్వంలో రాబోతున్న ఈ మూవీని ఆర్యన్ రమేష్, సుబ్రా సమర్పణలో విష్ణు విశాల్ స్టూడియోస్ నిర్మిస్తోంది. ఇందులో శ్రద్ధా శ్రీనాథ్, వాణి భోజన్ హీరోయిన్లుగా నటిస్తుండగా.. డైరెక్టర్ సెల్వరాఘవన్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. యాక్షన్ చిత్రంగా తెరకెక్కుతుండగా.. 'ఆర్యన్'లో విష్ణు విశాల్ పవర్ ఫుల్ పోలీస్ అధికారిగా నటిస్తున్నాడు. తాజాగా, ఈ సినిమాకు సంబంధించిన టీజర్ సెప్టెంబర్ 30న విడుదల కాబోతున్నట్లు తెలుపుతూ చిత్రబృందం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కూడా షేర్ చేశారు. ఇక ఇందులో విష్ణు విశాల్ గన్ పట్టుకుని కూర్చొని ఉండగా.. చుట్టూరా మాస్క్ ధరించిన కొంతమంది వ్యక్తులు ఉన్నారు. పోస్టర్‌లో.. "పర్‌ఫెక్ట్ పోలీస్ ఆఫీసర్.. ఓ హత్య కేసులోని నేరగాళ్లను పట్టుకోగలడు. రేపు ఫస్ట్ క్లూ ఇవ్వబోతున్నాం" అని రాసుకొచ్చారు. ఈ సినిమా తెలుగు, తమిళ భాషల్లో అక్టోబర్ 31న థియేటర్స్‌లోకి రాబోతుంది.






## ఆ సీన్లు కట్.. మళ్లీ ఓటీటీలోకి నయనతార వివాదాస్పద సినిమా అన్నపూరణి..!

లేడీ సూపర్ స్టార్ నయనతార టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం అన్నపూరణి నయనతార 75వ ప్రాజెక్టుగా వచ్చిన ఈ చిత్రాన్ని నీలేష్ కృష్ణ డైరెక్ట్ (డెబ్యూ) చేశాడు. సనాతన బ్రాహ్మణ అమ్మాయి అయిన అన్నపూరణి తన ఇంటి నుండి బయటకు వెళ్లి దేశంలోనే అతిపెద్ద, ఉత్తమ చెఫ్ కావాలని బలంగా కోరుకుంటుంది.

అన్నపూరణి తన కలలను సాధించడానికి ఎలా ముందుకు వస్తుందనే నేపథ్యంలో సాగే ఈ సినిమాలో కొన్ని సన్నివేశాలు హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని విశ్వహిందూ పరిషత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన నేపథ్యంలో నెట్‌ఫ్లిక్స్ గతేడాది ఈ సినిమాను తొలగించింది. నయనతార క్షమాపణలు కూడా చెప్పింది. అయితే ఈ మూవీ మళ్లీ ఓటీటీలోకి రీఎంట్రీ ఇచ్చింది. రేపటి నుంచి జియో హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది. అయితే కేవలం హిందీలో మాత్రమే అందుబాటులో ఉండనుంది.

గతంలో వివాదానికి కారణమైన సన్నివేశాలను మేకర్స్ తొలగించారు. ఈ నేపథ్యంలో మూవీ రన్‌టైం 10 నిమిషాలు తగ్గింది. అన్నపూరణి 2 గంటల 15 నిమిషాల టైంతో జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుందన్నమాట. ఈ సినిమా చుట్టూ వివాదం నెలకొని ఇప్పటికే ఏడాదిన్నర దాటింది. మరి ఇన్నాళ్లకు తిరిగి ఓటీటీలోకి వస్తున్న నయనతార సినిమాను ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. జియో స్టూడియోస్, నాడ్ స్టూడియోస్, ట్రైడెంట్ ఆర్ట్స్ బ్యానర్లపై జతిన్ సేతి, ఆర్ రవిచంద్రన్ సంయుక్తంగా నిర్మించారు. జై, సత్యరాజ్, కేఎస్ రవికుమార్, రెడిన్ కింగ్‌స్లే, అచ్యుత్ కుమార్, కుమారి సచు, రేణుక, కార్తీక్ కుమార్, సురేశ్ చక్రవర్తి కీలక పాత్రల్లో నటించారు. ఎస్ థమన్ సంగీతం అందించాడు.

## 'మ్యాంగో పచ్చ' సినిమా టీజర్ అప్డేట్ ఇచ్చిన కాజల్



కన్నడ యంగ్ హీరోయిన్ కాజల్ కుందర్ వరుస అవకాశాలు అందుకుంటూ క్రేజీ బ్యూటీగా మారింది. ప్రస్తుతం ఈ అమ్మడు 'మ్యాంగో పచ్చ' సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈ మూవీతో కన్నడ స్టా( కిచ్చా సుదీప్ మేనల్లుడు సంచిత్ సంజీవ్ హీరోగా పరిచయం కాబోతున్నాడు. ఇందులో మాలాశ్రీ, మయూర్ పటేల్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. వివేకా దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రాన్ని సుప్రియాన్వి పిక్చర్స్, కెఆర్‌జి స్టూడియోస్ బ్యానర్స్‌పై కార్తీక్, యోగి రాజ్, సుప్రియాన్వి నిర్మిస్తున్నారు. షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా నవంబర్ 5న విడుదల కాబోతుంది. ఈక్రమంలో.. తాజాగా, ప్రమోషన్స్ స్టార్ట్ చేసిన కాజల్ అప్డేట్స్ రిలీజ్ చేస్తోంది. 'మ్యాంగో పచ్చ' టీజర్ సెప్టెంబర్ 12: 34గంటలకు రాబోతున్నట్లు తెలుపుతూ.. ప్రపంచంలోకి 'మ్యాంగో పచ్చ' మొదటి అడుగు పడబోతోంది. దీనిని కిచ్చా సుదీప్ లాంచ్ చేయనున్నారు అని వెల్లడించింది. దీంతో నెటిజన్లు ఫైర్ ఎమోజీలు షేర్ చేస్తున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.